

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 21, ఏప్రిల్ 2026 | 16 పేజీలు




# పోరాటం చేయాల్సిందే

2లో

- రాష్ట్రంలో పరిపాలన అధ్వానం
- కూల్చివేతలు కాల్చివేతలు పోలీసుల దాడులు
- రైతుబంధుకు రామ్ రామ్ దళిత బందుకు జై భీమ్
- రాష్ట్రంలో కరెంటు కష్టాలు, నీరు, రైతులకు ఎరువుల కష్టాలు
- హైడ్రాజనం ఆగమాగం
- ప్రభుత్వం వచ్చాక తొలి సంతకం హైడ్రా తీసివేయడమే
- మూసి ప్రక్షాళన అంటూ భూముల దందా
- తెలంగాణలో పునర్జీవ యజ్ఞం ప్రారంభం
- మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన మాజీ సీఎం కేసీఆర్
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జీవన్ రెడ్డిని నియమించిన మాజీ సీఎం కేసీఆర్
- ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్రంలో పరిపాలన అధ్వాన్నంగా మారిం దని తెలంగాణ పునర్జీవ యజ్ఞం ప్రారంభించి పోరాటం చేయాల్సిందేనని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద గ్రౌండ్‌లో సోమవారం ప్రజా ఆశీర్వాద భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాజీ మంత్రి జీవన్ రెడ్డి నీ బిఆర్ఎస్ కండువా కాఫీ పార్టీలోకి ఆహ్వానించారు.

### చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు

# పూర్తి చేసే బాధ్యత నాదే

**వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తా : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



మంథని ప్రభాతవార్త; మంథని నియోజక వర్గం లోని కాళేశ్వరం చిన్న ప్రాజెక్టు పూర్తి దేశ బాధ్యత తాను తీసుకుంటున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం మంథని నియోజకవర్గంలోని కాటారం మండలంలోని నస్తూరి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

2లో








బిజెపి శ్రేణులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు..

రాజకీయాలకు అతీతంగా తరలిరండి.. అవసరమైతే న్యాయ పోరాటానికి సిద్ధం..

### హుజురాబాద్ డంపింగ్ యార్డు ఏర్పాటుపై..

# యుద్ధభేరికి సిద్ధంకండి..

3లో

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: దేశంలో, రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా రెండు లక్షల 47వేల మంది ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా తెలంగాణ సర్కార్ ప్రజల ప్రాణాలను హరించేందుకు నిర్మించతలపెట్టిన కరీంనగర్ జిల్లా హుజురాబాద్-సిర్సపల్లి శివారులో డంపింగ్ యార్డు రద్దుకై బిజెపి పార్టీ శ్రేణులతో పాటు అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు, ప్రజలు యుద్దబేరికి సిద్దంకండి అంటూ సోమవారం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. హుజురాబాద్ నియోజక వర్గ బిజెపి, ఇతర రాజకీయ పార్టీల నేతలు, జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసి, డంపింగ్ యార్డు వల్ల పొంచి ఉన్న ప్రమాదాలను వారు మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు విన్నవించారు.




# పోరాటం చేయాల్సిందే

రాష్ట్రంలో పరిపాలన అధ్వానం

కూల్చివేతలు కాల్చివేతలు పోలీసుల దాడులు

రైతుబంధుకు రామ్ రామ్

దళిత బంధుకు జై భీమ్

రాష్ట్రంలో కరెంటు కష్టాలు, నీరు, రైతులకు ఎరువుల కష్టాలు

హైడ్రాజనం ఆగమాగం

ప్రభుత్వం వచ్చాక తొలి సంతకం హైడ్రా తీసివేయడమే

మూసి ప్రక్షాళన అంటూ భూముల దందా

తెలంగాణలో పునర్జీవ యజ్ఞం ప్రారంభం

మాజీ మంత్రి జీవన్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన మాజీ సీఎం కేసీఆర్

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జీవన్ రెడ్డిని నియమించిన మాజీ సీఎం కేసీఆర్

ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్రంలో పరిపాలన అధ్వాన్నంగా మారిందని తెలంగాణ పునర్జీవ యజ్ఞం ప్రారంభించి పోరాటం చేయాల్సిందేనని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద గ్రౌండ్‌లో సోమవారం ప్రజా ఆశీర్వాద భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై మాజీ మంత్రి జీవన్ రెడ్డి నీ బిఆర్ఎస్ కండువా కాఫీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా నాయకుడు నిబద్ధతగల వ్యక్తి మాజీ మంత్రి జీవన్ రెడ్డి అని ఇద్దరం పార్టీలు వేరైనా అభివృద్ధికై ప్రజల సంక్షేమానికై పని చేసే వాళ్లమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కరీంనగర్లో సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కమ్మునూరు కలమడుగు నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు జీవన్ రెడ్డి మొదట సమితి అధ్యక్షునిగా పనిచేసే ఎమ్మెల్యేగా మంత్రిగా ఎమ్మెల్సీగా పనిచేశాడని తన రాజకీయ జీవితంలో ప్రజాసేవే తప్ప వేరే ఆలోచన ఉండదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమం కోసం ఇద్దరం అన్నదమ్ముల వలె పని చేయాలని నిర్ణయించుకున్నామని బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. జగిత్యాల తో పాటు కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా తో పాటు తన సేవలు రాష్ట్ర స్థాయిలో వినియోగించుకుంటామని పేర్కొన్నారు తెలంగాణ ఏర్పాటు కాకముందు ఈ ప్రాంతం నుండి దుబాయ్ మస్కట్టు వలసలు పోయే వారని కొన్ని ప్రాంతాలలో గంజి కేంద్రాలు ఏర్పాటు చేసి తెలంగాణ ప్రాంతాన్ని అవమానపరిచే వారిని పేర్కొన్నారు తెలంగాణ ఏర్పాటులో శక్తి వంచన లేకుండా కృషి చేశానని తెలంగాణ వచ్చాక చెరువులు అభివృద్ధితోపాటు మిషన్ భగీరథ 24 గంటల కరెంటు నీరు అందజేశామని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామని గత కాంగ్రెస్ తెలంగాణ ఇస్తానని మొదట మోసం చేసిందని అనంతరం తెలంగాణ వచ్చుడు కేసీఆర్ చచ్చుడు అంటూ దీక్ష చేపట్టడంతో కేంద్రం దిగివచ్చి తెలంగాణ ఏర్పాటు చేయడానికి ఒప్పుకుందని పేర్కొన్నారు. తెలంగాణ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మేధావులు తో సమావేశాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పేర్కొన్నారు. గత ఎన్నికలలో ఆలోచించి ఓట్లు వేయాలని తెలుపగా కొందరు నమ్మి కాంగ్రెస్కు ఓట్లు వేశారని 6 గ్యారంటీలు 420 హామీ లేచి ఏ ఒక్కటి కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా నెరవేర్చడంలేదని మండిపడ్డాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కష్టాలు రైతులకు యూరియా కష్టాలు, విద్యార్థులు స్కాలర్షిప్ప అనేక సమస్యలతో సతమతమవుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు రామ్ రామ్ చేసిందని దళిత బంధు జై భీమ్ కొట్టిందని మహాలక్ష్మి పథకం ఆగమైందని తులం బంగారం ఎక్కడో పోయిందని పేర్కొన్నారు రైతులు యూరియా బస్తాల కోసం లైన్లో చెప్పులు పెట్టి నిరీక్షిస్తున్నారా అని యాప్ లన్ని రైతులను చెప్పులురిగేలా దుకాణాల చుట్టూ తిరిపించుకోవడం సమంజసం కాదన్నారు జగిత్యాలలో కేసీఆర్ మీటింగ్ పెడితే రైతుబంధు వేశారని మరో కాడ మీటింగ్ పెడితే మరోసారి రైతుబంధు వేస్తారని ఇలా సభలు పెట్టినప్పుడల్లా రైతు బంధు వేయడం ఏమిటని మండిపడ్డాడు గత బి ఆర్ ఎస్ పాలెంలో 73 వేల కోట్ల డబ్బు రైతుబంధు కింద రైతులకు వేయడం జరిగిందని పేర్కొన్నారు రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ ఆగమాగం అయిందని భూములకు రేట్లు లేకుండా పోయాయని ఈరోజు భూములు కొనేవాడు లేకుండా పోయాడని మొక్కలు కొనడం లేదు వడ్లు కొనడం లేదు ప్రభుత్వం రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు ఇచ్చామని పేర్కొన్నారు ఎవరి మాట్లాడించిన ప్రభుత్వం సక్రమంగా పనిచేయడం లేదని పేర్కొంటున్నారని సింగరేణిని ఆగం చేశారని విద్యార్థుల స్కాలర్షిప్ప ఇవ్వడం లేదని ప్రతి ఒక్కరు అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. అన్ని స్కాములు దోపిడీలు జరుగుతున్నాయని రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అవినీతి అరాచకాలు పెరిగిపోయాయి అని పేర్కొన్నారు గత బి ఆర్ ఎస్ పాలనలో ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు 24 గంటల విద్యుత్ పల్లె ప్రకృతి వనాలు రైతు భవనాలు ఏర్పాటు చేశామని ఇప్పుడు అవి పనికి రాకుండా చేశారని మండిపడ్డాడు గ్రామపంచాయతీలలో డబ్బులు లేకుండా చేశారని మున్సిపాలిటీలలో మురికి కూపాలుగా మారాయని బిఆర్ఎస్ రావాలి కాంగ్రెస్ పోవాలి అంటూ జీవన్ రెడ్డి నినాదం సరైనదేనని పేర్కొన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పని తీరు మరి అద్వానంగా ఉన్నదని ప్రజలు పూర్తి అ వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు హైడ్రా పేరుతో జనాలను ఆగం చేస్తున్నారని బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక హైడ్రాను తొలి సంతకం పెట్టి తొలగిస్తామని పేర్కొన్నారు. మూసి ప్రక్షాళన చేస్తామంటూ భూముల దందా చేస్తున్నారని ఇది సమంజసం కాదన్నారు. వరద ఒక కాల్వకు కరెంటు మోటార్లు పెడితే కేసులు పెట్టారని టిఆర్ఎస్ ప్రభుత్వంలో అవన్నీ ఎత్తివేసామని పేర్కొన్నారు బీడీ కార్మికులకు పింఛన్లు ఇవ్వడం లేదని మహిళలకు నూతన పింఛన్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు తెలంగాణ పునర్జీవయ్య గేమ్ ప్రారంభించామని పోరాటం చేయాల్సిందేనని పేర్కొన్నారు రాష్ట్రంలో కూల్చివేతలు కాల్చివేతలు పోలీస్ దాడులు ఎక్కువ అయ్యాయని ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదిస్తారని పేర్కొన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందని అనుకున్నాము కానీ తిరోగమనంగా రెండున్నర సంవత్సరాలు రాష్ట్రంలో పరిపాలన అధ్వానంగా ఉన్నదని ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు కేసీఆర్ తో కలిసి పనిచేయడం ఆనందంగా భావిస్తున్నానని తెలంగాణ అభివృద్ధిలో ఇద్దరు కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని విద్యుత్తు నీళ్లు రోడ్లు అభివృద్ధి ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ ఎంతగానో అభివృద్ధి చెందుతుందని కేసీఆర్ మహా మేధావి అని తెలంగాణ అభివృద్ధిలో కేసీఆర్ మించిన నాయకుడు ఇప్పటికీ లేరని టిఆర్ఎస్ పార్టీని తెలంగాణతో పాటు జాతీయస్థాయిలో తన ముద్ర వేసుకున్న నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు ఎమ్మెల్సీ ఎల్ రమణ ఎమ్మెల్యేలు సంజయ్ గంగుల కమలాకర్ కౌశిక్ రెడ్డి వల్ల రాజేశ్వర్ రెడ్డి తుల ఉమా ధావసంతా సురేష్ లేదా పాల్గొన్నారు

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు

# పూర్తి చేసే బాధ్యత నాదే

వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తా

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మంథని ప్రభాతవార్త;** మంథని నియోజక వర్గం లోని కాళేశ్వరం చిన్న ప్రాజెక్టు పూర్తి దేశ బాధ్యత తాను తీసుకుంటున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం మంథని నియోజకవర్గంలోని కాటారం మండలంలోని నస్తూరి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా బహిరంగ సభలో ఆయన మాట్లాడారు 2014 కు ముందు ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును తాను భుజస్కందాల పైన వేసుకొని పూర్తి చేస్తానని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే మంథని నియోజకవర్గంలోని రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు .చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నిత్యం తనతో మాట్లాడుతారని అన్నారు .అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి పుట్టగతులు లేకుండా కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేస్తానని ఆయన అన్నారు ప్రజాపాలనపై పాపాల భైరవుడు రావాలని కొంతమంది కోరుకుంటున్నారని అది ఎట్టి పరిస్థితుల్లో జరగదని ఆయన స్పష్టం చేశారు. దేశానికి ఆదర్శంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షత వహించగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ,సీతక్క, పొన్నం ప్రభాకర్, అట్లూరి లక్ష్మణ్ కుమార్ ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు ప్రభుత్వ విప్పులు ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ డంపింగ్ యార్డు ఏర్పాటుపై..

# యుద్ధభేరికి సిద్ధంకండి..

బిజెపి శ్రేణులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు..

రాజకీయాలకు అతీతంగా తరలిరండి.. అవసరమైతే న్యాయపోరాటానికి సిద్ధం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా రెండు లక్షల 47వేల మంది ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా తెలంగాణ సర్కార్ ప్రజల ప్రాణాలను హరించేందుకు నిర్మించతలపెట్టిన కరీంనగర్ జిల్లా హుజురాబాద్-సిర్సపల్లి శివారులో డంపింగ్ యార్డు రద్దుకై బిజెపి పార్టీ శ్రేణులతో పాటు అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు, ప్రజలు యుద్ధభేరికి సిద్ధంకండి అంటూ సోమవారం కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గ బిజెపి, ఇతర రాజకీయ పార్టీల నేతలు, జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసి, డంపింగ్ యార్డు వల్ల పొంచి ఉన్న ప్రమాదాలను వారు మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు విన్నవించారు. స్పందించిన మంత్రి బండి సంజయ్‌కుమార్ తన కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్ నియోజకవర్గంలో లక్షలాది మంది ప్రజల ప్రాణాలను హరించడానికి పరోక్షంగా ప్రభుత్వం కుట్రపన్నిందని ఎట్టి పరిస్థితుల్లోను హుజురాబాద్ ప్రాంత ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా యుద్ధభేరికి సిద్ధకండి అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. నెలరోజులుగా హుజురాబాద్‌లోని సబ్బండ వర్గాల ప్రజలు ప్రజాస్వామ్యపద్దతిలో దీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతుమీద వర్షం పడ్డట్లు ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. డంపింగ్ యార్డు ఏర్పాటు అయితే హుజురాబాద్ ప్రజల బతుకులు ఆగమైపోతాయని పశుపక్షాదులు, పంటపొలాలు, భూగర్భజలాలు, కలుషితమైపోతాయని ఆయన అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గానికి రేపు భవిష్యత్తులో అమ్మాయిని ఇవ్వడానికి పెళ్లి సంబంధాలు కుదుర్చుకోవడానికి ఎవరు అక్కడ అడుగుపెట్టరని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం డంపింగ్ యార్డు నిర్మించతలపెట్టిన ప్రాంతాలను అక్కడికి వెళ్లి ఆ దుస్థితిని తాను కళ్లారా చూసానని, అది ఏర్పాటు అయితే అక్కడ జీవకోటి బతకదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. కమీషన్ల కోసం సర్కార్ ప్రజల ప్రాణాలను పనంగా పెట్టి నిర్మాణం చేపట్టడానికి సిద్దపడితే న్యాయపోరాటానికైన వెనుకాడబోమని బండి సంజయ్ తేల్చిచెప్పారు. వారం రోజుల్లో చేపట్టబోయే ఉద్యమ దిశానిర్దేశం రాష్ట్ర సర్కార్‌కు ఎండవేడిమితో పాటు నిరసన సెగలు రాష్ట్రోకోలు, చేసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ డంపింగ్ యార్డు నిర్మాణం రద్దుకై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో యుద్దభేరి మోగించిందని, ఇక ఉద్యమం ఆగదని, రద్దు అయ్యేవరకు తగ్గేదేలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చే వరకు సబ్బండ వర్గాల ప్రజలతో ఉద్యమం ఉవెత్తున ఎగిసిపడుతుందన్నారు. డంపింగ్ యార్డు వల్ల ప్రజలు పడుతున్న ఆవేదనను ప్రజల దుస్థితిని జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మంత్రి బండి సంజయ్ ముందు కళ్లకు కట్టినట్లు చిత్రీకరించారు. డంపింగ్ యార్డు హుజురాబాద్-సిర్సపల్లి ప్రాంతంలో ఏర్పాటు అయితే సుమారు 100గ్రామాలు అదృశ్యమైపో తాయని ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసవెళ్లే పరిస్థితులు దాపరిస్తాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేసారు. తీవ్రమైన



అనారోగ్య సమస్యలు తలెత్తుతా యని, పశుపక్షాదులు, జీవరాసులు జీవించలేవని ఆయన ఆందోళన వ్యక్తం చేసారు. హుజురాబాద్ ప్రజలకు వచ్చిన కష్టాలు రాష్ట్రంలో ఏ ప్రాంత ప్రజలకు రాకూడదని, ఆ ప్రజల ఉసురు ప్రభుత్వానికి తాకుతుందన్నారు. తక్షణమే నియోజకవర్గ ప్రజల మనోభావాలను గుర్తించి రద్దు చేస్తూ జీవో విడుదల చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేసారు.

**ఉద్యమానికి దిశ నిర్దేశం..**

డంపింగ్ యార్డు ఏర్పాటుపై సబ్బండ వర్గాల ప్రజలను పోగుచేసుకుని ఉద్యమ కార్యచరణపై ఆయన దగ్గరకు వచ్చిన పలు రాజకీయ పార్టీల నేతలకు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ దిశనిర్దేశం చేసారు. ఏరోజుకు ఆరోజు చేపట్టబోయే కార్యక్రమాలపై ఆయన పలు సూచనలు చేసారు. జిల్లా కలెక్టర్ నుండి మొదలుకుని రాష్ట్ర పెద్దల వరకు అందరిని కలిసి నిరసనలు తెలియజేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఇదే కోణంలో ఒక వైపు ప్రజాక్షేత్రంలో ప్రజాపోరాటాలను ఉధృతం చేస్తునే, మరోవైపు న్యాయపోరాటానికి అందరం కలిసి సిద్ధం కావాలని ఆయన అన్నారు. తొలుత మంగళవారం నుండి హుజురాబాద్ బిజెపి ముఖ్య నేతలతో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ప్రత్యేక సమావేశమై ఉద్యమ కార్యచరణ ప్రతిపాదనలపై చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇదే రోజు హుజురాబాద్‌లో నిరసన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు. ఆ తర్వాత మరుసటి రోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలో కలక్టరేట్ సమీపంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బండి సంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు.

# సెంట్రల్ లైబ్రరీ ఎప్పుడు?

**డీఎంఎఫ్టీ నిధులతో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి**

**రూ.60 లక్షలు కేటాయించినా పనులు నిలిచిపోయిన వైనం**

గోదావరిఖని ,ప్రభాతవార్త:
గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో విద్యార్థులు, యువత జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు సెంట్రల్ లైబ్రరీ అత్యవసరమని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, డీఎంఎఫ్ నిధులను వినియోగించి లైబ్రరీ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.మైనింగ్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి కేటాయించిన డీఎంఎఫ్ నిధులు సమర్థవంతంగా వినియోగిస్తే యువతకు ఉపయోగపడే విద్యా వసతులు అందుబాటులోకి వస్తాయని దినేష్ పేర్కొన్నారు. కోచింగ్ సెంటర్లపై ఆధారపడుతూ ఆర్థికంగా నష్టపోతున్న విద్యార్థులకు గ్రంథాలయం ఎంతో ఉపయుక్తమని తెలిపారు.ఇదిలా ఉండగా, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.60 లక్షలు కేటాయించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదని కలెక్టర్ తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని దినేష్ డిమాండ్ చేశారు.



# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో నెలలు నిండని బాబుకు మెరుగైన వైద్యం

**-డాక్టర్ల కృషిని అభినందించిన సూపరింటెండెంట్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్యులు అరుదైన చికిత్స అందించి నెలలు నిండని చిన్నారి ప్రాణాలను కాపాడారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళ సోమవారం నెలలు నిండకుండానే బాబుకు జన్మనివ్వగా, ఆ శిశువు రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్ (శ్వాసకోశ సమస్య) తో ప్రాణాపాయ స్థితికి చేరుకుంది. దీనిపై తక్షణమే స్పందించిన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సిరిచందన గారు, ఆసుపత్రి సూపరింటెండెంట్ అనుమతితో తల్లిదండ్రులకు పరిస్థితిని వివరించి, జిల్లాలోనే ప్రప్రథమంగా అత్యాధునిక ఖి ఇన్సుర్ఖి పద్ధతి ద్వారా చికిత్స ప్రారంభించారు. ఊపిరితిత్తుల్లోకి ట్యూబ్ వేసి అత్యంత ఖరీదైన ఖిసర్ఫెక్టాంట్ఖి ఇంజెక్షన్‌ను విజయవంతంగా అందించారు. ఈ సాహసోపేతమైన చికిత్సను విజయవంతం చేసిన వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందిం చారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. పెద్దపల్లి ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం సేవలతో పాటు 2డి ఎకో, లాప్రో స్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ, రూట్ కెనాల్ వంటి అత్యాధునిక సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు దరూ వీటిని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు ఉచితమని, ఎవరైనా లంచం అడిగినా లేదా సానిటేషన్, వాష్ రూమ్ శుభ్రత వంటి సమస్యలు ఎదురైనా నేరుగా తనను గానీ, నర్సింగ్ సూపరింటెండెంట్ లేదా ఆర్ ఎం ఓ ని సంప్రదించాలని, లేనిపక్షంలో ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు చేయవచ్చని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## పురోహితుడు దామోదర శర్మ మృతి

మానకొండూర్/ ప్రభాతవార్త :



మండలంలోని వెల్ది గ్రామ పురోహితుడు దామోదర శర్మ( 88) అనారోగ్యంతో సోమ వారం మృతి చెందాడు. మృతుడు దామోదర శర్మ వెల్ది, రంగపేట, లక్ష్మీపూర్ గ్రామాలలో పురోహితుడుగా సుమారుగా 30 ఏళ్లుగా ప్రజలకు సేవలు అందించారు. దామోదర్ శర్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తన కుమారుడి స్వగ్రామమైన చల్లూరు లో మృతి చెందాడు. ఆయన అంత్యక్రియలను చల్లూరు గ్రామంలో కుటుంబ సభ్యులు నిర్వహించినట్లు తెలిపారు. వెల్ది గ్రామ సర్పంచ్, సర్పంచుల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, లక్ష్మీపూర్ సర్పంచ్ ఎడ్ల సత్యనారాయణ, రంగపేట సర్పంచ్ రామ్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీ సాయి కుమార్, గోపు పావని శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కోల లక్ష్మి వీరేశం, కల్వకుంట్ల లక్ష్మి రామచంద్రరావు, ఎన్.శ్రీనివాస్, రుద్రవరం పద్మా ప్రభాకర్, ఉప సర్పంచులు రుద్రవరం సాయికుమార్, రాపాక ప్రవీణ్, కొమురయ్య యాదవ్, గోపు ఈశ్వర్ రెడ్డి, పలు పార్టీల నేతలు, గ్రామ ప్రజలు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

## చిరుతల రామాయణంకు ఆర్థిక సహాయం అందజేత

జూలపల్లి,ప్రభాతవార్త:
జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జె కె శేఖర్ యాదవ్ చిరుతల రామాయణ నాటక ప్రదర్శన కొరకు ప్రాచీన కలను ప్రోత్సహించడం కోసం శేఖర్ యాదవ్ తన వంతుగా సహాయం 20.000 / ఇరువై వేల రూపాయలు పంపించగా బిజెపీ రాష్ట్ర నాయకులు కంకణాల జ్యోతిబసు,బొజ్జ మల్లయ్య,అల్లాడి శేఖర్ చిరుతల రామాయణ సభ్యులు కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిరుతల రామాయణ నాటక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులను అభినందించిన అధ్యాపక బృందం,ప్రిన్సిపల్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇటీవల వెలువడిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ విశ్వ ప్రసాద్ అభినందించారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులు ఏ.హారిప్రియ బైపిసి 1000/980, ఎస్. తేజస్విని 1000/ 976,జి. రేఖ 1000/937 మార్కులు,ఎంపీసీ ద్వితీయ సంవత్సరం సంజన 1000/919,ఏ.మాధురి 1000/889,ఎంపీసీ ప్రథమ సంవత్సరం ఎం.శ్రీయుక్త,470/419,కె.పుష్పలత బైపిసి ప్రథమ సంవత్సరం 440/343 ఇలా మా కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినారు వీరినీ,అధ్యాపక బృందం,ప్రిన్సిపల్ అభినందించి, మెమొంటోలు అందించారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**సర్పంచ్ దంపతుల శుభాకాంక్షలు, బట్టల అందజేత**



గోదావరిఖని ,ప్రభాతవార్త: రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ వార్డ్ సభ్యులు రాయిల్ల వసంత- సాగర్ దంపతుల నూతన గృహంలో జరిగిన ఈ వేడుకకు స ర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు.గౌరవ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్ర మంలో సర్పంచ్ దంపతులు గృహ యజమానులకు బట్టలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల ద్వారా పేదలకు గృహ సౌకర్యం కల్పించడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఐలవేణి అనసూర్య, గ్రామ కార్యదర్శి కె. రమేష్, హౌసింగ్ ఏఈ సంజయ్, వార్డ్ సభ్యురాలు ఉప్పులేటి మల్లమ్మ, మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీనివాస్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఉప్పులేటి పవన్, ఆకుల రామ్, జిట్టావేణి కుమార్, గెల్లు కుమార్, గెల్లు షేరాలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## లిఫ్ట్ ముసుగులో చోరీ

ముస్తాబాద్ ప్రభాత వార్త:



అవునూర్ గ్రామానికి చెందిన పొన్నాల యాదవ్వ అనే వృద్ధురాలు సోమ వారం ఉదయం సిద్దిపేట నుండి ముస్తాబాద్ కు వస్తున్న క్రమములో సిద్దిపేట మూలమలుపు సమీపములో బస్ కోసం ఎదురుచూస్తున్న సందర్భములో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై లిఫ్ట్ ఇచ్చి బదనకల్ శివారులో ద్విచక్ర వాహనంపై నుంచి తోసేసి యాదవ్వ పై ఉన్న రెండు తులాల బంగారు ఆభరణాలను అపహరించాడు.ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై గణేష్ కి సమాచారమివ్వగా సంఘటన స్థలానికి చేరుకొని సీసీ పుటేజీలను పరిశీలించగా నిందితుడు హెల్మెట్ ధరించి వున్నాడనీ,వాహనం నెంబర్ మహారాష్ట్రకు చెందినదిగా గుర్తించారు. నిందితుని కోసం క్షేత్రస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పల్లిమక్త గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నాయిని నరహరి (43) అనే వ్యక్తి చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. ఆదివారం నాంపల్లిలో తన పనులు ముగించుకోని ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్నాడు. ఇదే క్రమంలో మారుపాక కమాన్ వద్ద రోడ్డు క్రాస్ అవుతుండగా వేగంగా వచ్చి ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో నరహరికి తల భాగంలో తీవ్రగాయాలు కాగా స్థానికులు వేములవాడ ఏరియా దవాఖానకు తరలించారు. పరీక్షి ంచిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించాలని సూచించారు. కరీంనగర్‌లో సోమవారం చికిత్స పొందుతూ నరహరి మృతిచెందగా గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆటో నడుపుకుంటూ కుటుంబ భారాన్ని మోస్తున్న ఇంటి పెద్ద దిక్కు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య లావణ్య ఉన్నారు. ఆటో డ్రైవర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ జిన్న అనూషాఅనిల్, మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు బాపురెడ్డి, ఆటో యూనియన్ సభ్యులు కోరుతున్నారు.

## మున్సిపల్ కార్మికుడి మృతి

**-పాలకవర్గం ఆర్థిక సహాయం**

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మున్సిపాలిటీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న ఇరుగురాల దుర్గారాజు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా అత్యవసర సహాయం కింద 10వేల రూపాయలు ఆర్థిక సహాయం దహనసంస్కారాలకు మున్సిపల్ పాలకవర్గం, కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వద్దూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, రెండవ వ వార్డు కౌన్సిలర్ కొట్టె సునీత అశోక్, పిట్టల వెంకటేష్, కొత్త సుమలత గంగా రెడ్డి, మేనేజర్ ప్రశాంత్ కుమార్, నాయకులు కొట్టె చందు,తదితరులు పాల్గొన్నారు.

## 17 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**వీణవంక, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం మల్యాల గ్రామానికి చెందిన తిరుపతి సురేష్ సోమవారం 17 క్వింటాళ్ల రేషన్ బియ్యం ను సీరంచకు అశోక్ లీలాండ్ వాహనంలో తరలిస్తుండగా అటు వైపు గస్తీ కి వెళ్లిన పోలీస్ లకు వీణవంక మండలము లో నీ హిమ్మత్ నగర్ క్రాస్ రోడ్డు వద్ద ఎదురుకావడంతో,వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.



## నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గ కేంద్రం కోరుట్ల పట్టణంలో ఆనంద్ నగర్, ఏకలవ్య నగర్ కాలనీలో టిడిపి అధినేత ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానుక ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాక దేశ రాజకీయాలలో పరిణితి చెందిన రాజనీతిజ్ఞుడు,పరిపాలన సమర్థుడు, ఆధునికతకు పట్టం పట్టే నాయకుడు, తన విలువలు, విజన్ తో యువతరానికి ఒక బ్యాండ్ మార్కులా నిలిచే మార్గదర్శి, సంక్షోభ సమయాలలో కూడా అద్భుతాలు సృష్టించగల అపర చాణక్యులు, నిరంతరం ప్రజా శ్రేయస్సు కొరకు ఆలోచించి అలుపెరుగని నాయకులు కొనియాడారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు కటకం మహదేవ్, బాలే మారుతి,గజ్జల రాజ గణేష్, అంజయ్య,పాతర్ల విజయ్,ఎండి రఫీ,ఆసిఫ్,నజీమ్ అలాగే తెలుగు మహిళ నాయకురాలు విజయలక్ష్మి ,శ్రీ జ్యోతి, వాణి,సువర్ణ, శాంత, పద్మ,కళ్యాణి,పారిజాత తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం తీసుకుంటే మనిషి సంపూర్ణ ఆరోగ్యం ఐసిడిఎస్

**కోరుట్ల సూపర్ వైజర్ అలువాల భారతి**

కోరుట్ల,ప్రభాతవార్త ఏప్రిల్ 20:



సంపూర్ణ పోషక విలువలతో కూడిన పౌష్టికాహార్ర తీసుకుంటేనే మనిషి పరిపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ కోరుట్ల సూపర్ వైజర్ అలువాల భారతి అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ సాయిరాంనగర్ 1వ, ఖాజీపుర వన్ అంగన్ వాడి కేంద్రాల్లో పోషక పక్వాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం తీసుకుంటే మనిషి సంపూర్ణ ఆరోగ్యం ఐసిడిఎస్ కోరుట్ల సూపర్ వైజర్ అలువాల భారతి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గర్భిణీ స్త్రీలు బాలింతలు 06 ఏళ్ల పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారంపై పరిపూర్ణ అవగాహన కల్పించారు. జంక్ ఫుడ్ తినకుండా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. 3 6 ఏళ్ల పిల్లలను అంగన్ వాడి కేంద్రానికి పంపించాలని పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ఆటపాటల తో పాటు విద్యను అందించడం జరుగుతుందని భారతి తెలిపారు. అనంతరం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. 3వ వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, అంగన్ వాడి టీచర్లు టీ. శోభారాణి, సిహెచ్. మాధవి, బి. శంకరమ్మ ఆయా విజయ, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ మైనింగ్ విద్యార్థులకు సింగరేణి ప్రాథమిక చికిత్స సర్టిఫికెట్లు అందజేత

రామగిరి ప్రభాతవార్త



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మైనింగ్ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులకు సింగరేణి జమాన్యం ప్రాథమిక చికిత్స సర్టిఫికెట్లు అందజేసింది. 8వ కాలనీలోని ప్రాథమిక చికిత్స కేంద్రంలో పడి శిక్షణ పొంది అనంతరం నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన 33 మందికి సర్టిఫికెట్లను కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ చేతుల మీదుగా సోమవారం అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐఎస్ఓ, సింగరేణి డిజిఎం విజయ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ప్రాథమిక చికిత్స పై అవగాహన ఉండాలన్నారు. ముఖ్యంగా మైనింగ్ విద్యార్థు తప్పనిసరి అన్నారు. ముందుకు వచ్చే విద్యార్థులకు విడుతల వారీగా శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో మెకానికల్ ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్ రెడ్డి, పరిపాలనాధికారి సుమన్, పిడి పింగిళి కష్టారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భూమి మాకే కేటాయించాలి

కోరుట్ల, ప్రభాతవార్త :



మున్నూరు కాపు పటేల్ సంక్షేమ సంఘానికి సంబంధించిన సర్వే నెంబర్ 1215 లోని 19.5 వరంపోగు భూమి మున్నూరు కాపు పటేల్ సంక్షేమ సంఘానికి చెందినదేనని కోరుట్ల పట్టణానికి చెందిన 20 కాపు సంఘాల (ఆమ్ సంఘం) నేతలు సోమవారం కోరుట్ల పట్టణ వేములవాడ రోడ్డులో గల హనుమాన్ దేవాలయం నుండి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీగా వెళ్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్, కు మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో పాటు 33 మంది కౌన్సిలర్లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడగా ఇట్టి స్థలాన్ని రెవెన్యూ అధికారులు మున్సిపల్ కు అప్పగించారని అడిగగా, అలాంటిదేమీ లేదని అధికారులు చెప్పడంతో వెంటనే మున్సిపల్ ఎజెండా నుంచి తొలగించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెదలు సత్యనారాయణ స్థానిక నాయకులతో కలిసి మాట్లాడుతూ కోరుట్ల పట్టణ మున్నూరు కాపు పటేల్ సంక్షేమ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక ధర్మపురి వాడలోని పీతేరుకుంటగా పిలవబడే సర్వేనెంబర్ 1217 లో గల 19.5 గుంటల వరం పోగు భూమిని సుమారు 35 40 సంవత్సరాల నుండి మోకాపై ఉన్నామని, ఈ స్థలంపై గతంలోనే అప్పటి జిల్లా కలెక్టర్ స్మిత సబర్వాల్ సంబంధిత రెవెన్యూ అధికారులతో విచ్చేసి భూమి పూజ చేసి స్థలాన్ని మున్నూరు కాపు పటేల్ సంక్షేమ సంఘానికి అప్పగించారు కానీ ఇట్టి స్థలాన్ని మున్సిపల్ ఆధ్వర్యంలో పార్క్ ఏర్పాటు చేయాలని ఏజెండాలో పొందుపరిచారు. దీనిపై మున్సిపల్ అధికారులకు పూర్తిస్థాయి సమాచారం లేకపోవడంతో ఎజెండాలో పొందుపరిచారని వెంటనే తొలగించాలని వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు బండారి శంకర్, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, నాయకులు బండారి శ్రీనివాస్, జాప లచ్చన్న, గుర్రాల ప్రవీణ్, నీలి శ్రీనివాస్, పుప్పాల గంగారం, నవీన్, వెంకట్, టేకుల నరేష్, సాగర్, నాగరాజు, ఆంజనేయులు, లక్ష్మీ నారాయణ,, ప్రవీణ్ వినయ్, పురుషోత్తం, పూర్ణ అజీత్ 20 కాపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నిరంతరం విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

**ఏ.డీ.ఈ వెంకటనారాయణ**

రామగిరి ప్రభాతవార్త

నిరంతరం విద్యుత్తు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంథని డివిజన్ ఎన్.పీ.డీ.సీ.ఎల్ విద్యుత్ ఏ.డీ.ఈ వంగల వెంకట నారాయణ అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ మండల విద్యుత్ సమస్యలపై సోమవారం సమావేశం అయ్యారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, తక్కువ వోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్ఫార్మర్ లోపాలు, అలాగే గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై విస్తృతంగా చర్చించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఏ. డి.ఈ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా, తరచుగా విద్యుత్ కోతలు నమోదవుతున్న ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమించడం, పాడైన ట్రాన్స్ఫార్మర్లను త్వరితగతిన మరమ్మతు చేయడం, అవసరమైన చోట కొత్త ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడం పై దృష్టి సారించాలని సూచించారు.వినియోగదారుల నుంచి వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కరించేందుకు కాల్ సెంటర్,ఫీల్డ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, అలాగే భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక ఏ.ఈకోరండ్ల. మహేందర్ రెడ్డి, సబ్ ఇంజినీర్ కుమ్మరికుంట సతీష్ పాల్గొన్నారు.






## సిరికొండ లో బడిబాట

కథలాపూర్ ప్రభాతవార్త




విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సోమవారం సిరికొండ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని కథలాపూర్ ఎంఈఓ లోకిని శ్రీనివాస్ ప్రారంభించారు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని, విద్యార్థులకు ఉచితంగా టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ , యూనిఫామ్స్ ఇవ్వడంతో పాటు ఐ ఎఫ్ పి లా ద్వారా విద్యా బోధన జరుగుతుందని ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు వివరించారు . ఇందులో జెడ్ పి హెచ్ ఎస్ సిరికొండ ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాస్, వనతడుపుల రవికుమార్, చంద్రశేఖర్ రావు, వసంత. ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ముగిసిన బాలల రక్షణ ప్రచారం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలో నిర్వహిస్తున్న బాలల రక్షణ ప్రచారం ముగిసింది. గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటు బాల్య వివాహాల నివారణ, బాలల హక్కుల పరిరక్షణకై కోరుట్ల మండలంలోని వెంకటాపూర్, మాదాపూర్, మోహనరావుపేట, ఫైడిమడుగు, అయిలాపూర్, గుమ్లాపూర్ గ్రామాల్లో భారీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, పోక్సో చట్టం, బాల కార్మిక నిషేధ చట్టం, మానవ అక్రమ రవాణా, నిరోధంపై ప్రజలకు, విద్యార్థులకు నిపుణులు విస్తృత అవగాహన కల్పించారు. బాలికలకు అంగన్‌వాడీ ద్వారా అందే సేవల గురించి వివరించారు. స్థానిక సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, ఎన్జీఓ లు, యువత విశేషంగా తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామంలో సోమవారం జగిత్యాల సఖి కేంద్రం వారి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ పల్లి రాణి ఆధ్వర్యంలో ..బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో బాల్యవివాహాలు జరగకుండా చూసుకోవాలని, బాల్యవివాహాలు జరుగుతున్నట్లు దృష్టికి వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సంబంధీకులపై చట్టం ప్రకారం 2 సంవత్సరాల జైలు శిక్ష, ఒక లక్ష జరిమానా, రెండు కూడా విధించబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బాసవేణి రమేష్, పంచాయతీ కార్యదర్శి వృద్ధి, వార్డు సభ్యులు లింగంపల్లి ప్రణీత్, పల్లి రాజశేఖర్, పల్లి కిషోర్, చొప్పరి లక్ష్మీ, చొప్పరి పద్మ, మరిపెల్లి పద్మ , గోపు వసంత, సఖి కేంద్రం అధికారులు శారద తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ క్షేత్రస్థాయి పర్యటన

## -సంక్షేమ వారోత్సవాలు, ప్రజావాణిపై ప్రత్యేక దృష్టి

నిర్మల్ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 20, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల నైపుణ్యాల మెరుగుదలే లక్ష్యంగా విద్యాబోధన సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా కొనసాగించాలని ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సారంగాపూర్ మండలం స్వర్ణ గ్రామంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. వంటగదిని పరిశీలించి పరిశుభ్రత పాటించాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. స్టోర్ రూమ్ తనిఖీ చేసి, ఆహార పదార్థాల ముడిసరుకుల గడువు తేదీలను రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలని, ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ఫుడ్ కమిటీలో సభ్యులుగా ఉన్న విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు. వారికి అందుతున్న విద్యపై వివరాలు తెలుసుకుని, స్వయంగా పాఠాలు చదివించారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అదే గ్రామంలో లబ్ధిదారురాలు సుల్తానాకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈవో భోజన్న, డిటిడిఓ అంబాజీ, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్షి మ్రకాంత రావు, ఎంపీఓ అజీజ్ ఖాన్, సర్పంచ్ మల్లేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులకు తక్షణ పరిష్కారం చూపాలి

కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే స్పందించాలని, పెండింగ్‌లో ఉన్న మండలాల వారీ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అనంతరం ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే2026 వారోత్సవాల గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలి

## -జిల్లా కలెక్టర్ కె.హరిత

కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్: 20, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ ఫోర్ట్ నైట్ కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను జాతీయ హరిత దళం రీజనల్ ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్, జిల్లా సమన్వయకర్త కటకం మధుకర్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15 నుండి 30 వరకు చేపట్టిన ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ ఫోర్ట్ నైట్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని తెలిపారు.



భూమి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతయని, నేల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, సేంద్రియ ఎరువుల వినియోగం వంటి చర్యలు ప ర్యావరణానికి దోహ దపడ తాయని తెలిపారు. నేల పరిరక్షణకు సంబం ధించి ముఖ్య సందేశాలు, సేంద్రియ ఎరువుల వినియోగం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం వంటి అం శాలను ప్రజలకు వివ రించాలని, విద్యా ర్థులు, యువతలో పర్యావరణంపై చైతన్య పరచడమే లక్ష్యమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా మైనారిటీ పాఠశాల, కళాశాలల విద్యార్థులు

## -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

నస్పూర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త




ఇంటర్ ఫలితాలలో జిల్లా మైనారిటీ పాఠశాల, కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, ఆర్.ఎల్.సి. ఆసిఫాబాద్,మంచిర్యాల జిల్లా షగుఫ్తా ఫిర్దౌస్ లతో కలిసి మైనారిటీ విద్యాసంస్థల విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లాలోని బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్ మైనారిటీ పాఠశాల, కళాశాలలలో 202526 సంవత్సరంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత చదువులలో రాణించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. రాష్ట్రంలోనే 2వ స్థానంలో మైనార్టీ విద్యార్థులు నిలువడం గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించడంలో అధ్యాపకులు, ప్రిన్సిపల్స్ చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్ తహరుద్దీన్, అకాడమిక్ సమన్వయకర్త రిజ్వాన్, మంచిర్యాల ప్రిన్సిపల్ సంధ్యా, బెల్లంపల్లి ప్రిన్సిపల్ యం.డి.నీలు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో రాజీవ్ నగర్ లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టం చేస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ వసతి గృహాలలో సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు.

# విద్యుత్ సామాగ్రి నిలువలపై విజిలెన్స్ తనిఖీ

## -అసిస్టెంట్ హెల్పర్ ఇంట్లోని సామాగ్రి పరిశీలన



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** స్క్రాప్ పేరిట అక్రమార్గంలో విద్యుత్ కు సంబంధించిన వైర్లు తదితర సామాగ్రి విక్రయిస్తున్నారన్న ఆరోపణపై విజిలెన్స్ అధికారులు సోమవారము తనిఖీ చేశారు. గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామానికి చెందిన అసిస్టెంట్ హెల్పర్ రాజు ఇంట్లోని విద్యుత్ సామాగ్రిని అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అసిస్టెంట్ హెల్పర్ గృహమే ఎలక్ట్రిక్ స్టోర్ గా మారి స్క్రాప్ పేరిట విద్యుత్ వైర్లు తదితర సామాగ్రి స్క్రాప్ దుకాణంలో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారి కథనాలు రావడంతో చీఫ్ విజిలెన్స్ అధికారి బోనాల కిషన్, విజిలెన్స్ సిఐ బాలు, ఎస్సై ఓంకార్ లతో పాటు విజిలెన్స్ సిబ్బంది విద్యుత్ సామాగ్రిని తనిఖీ చేశారు. గోరంటాల గ్రామానికి చెందిన పవన్ పేరిట విద్యుత్ సామాగ్రికి సంబంధించి కాంటాక్ట్ కొనసాగుతుండి, ఇక్కడే అసిస్టెంట్ హెల్పర్ గా పనిచేస్తున్న రాజు బినామీ పేరిట కాంట్రాక్టు పనులు నిర్వహిస్తున్నారు. అసిస్టెంట్ హెల్పర్, కాంట్రాక్టర్ తతంగం ప్రచారం జరగడంతో అప్పటివరకు గోరంటాల గ్రామంలోని కల్లు కాంపౌండ్ లో నిలువ చేసిన విలువైన విద్యుత్ సామాగ్రిని హుటాహుటిన ట్రాక్టర్ పై మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ కు తరలించారు. మరికొద్ది గంటల్లోనే తిరిగి యథా స్థానంలోకి తరలించడం జరిగింది. కల్లు కాంపౌండ్ లో విద్యుత్ సామాగ్రి నిలువ ఉండడాన్ని గ్రహించిన విద్యుత్ అధికారులు కాంపౌండ్ లో ఉన్న విద్యుత్ సామాగ్రిని అసిస్టెంట్ హెల్పర్ ఇంటికి తరలించారు. విషయం కాస్త విజిలెన్స్ అధికారుల దృష్టికి వెళ్లడంతో విజిలెన్స్ అధికారులు విద్యు త్ సామాగ్రిని నిలువలను తనిఖీ చేశారు. హెల్పర్ ఇంటి వద్ద ఉన్న సామాగ్రిని పరిశీలించారు. విద్యుత్ సామాగ్రి కి సంబంధించి ఎన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టర్ కు అప్పగిస్తున్నారు, సంబంధిత కాంట్రాక్టర్ పనులకు వినియోగించగా మిగిలిన సామాగ్రి పై పూర్తిస్థాయిలో విచారణ జరపనున్నట్లు విజిలెన్స్ అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# సీఎం సభకు భారీగా బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాటారంలో నిర్వహించ తలపెట్టిన సభకు సుల్తానాబాద్ మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ప్రతి గ్రామం నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు కాటారంలో నిర్వహించే సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ఇతర మంత్రులు పాల్గొని తమ సందేశాన్ని వినిపిస్తారని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ వాహనాలలో భారీగా తరలి వెళ్లారు. మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ జెండా ఊపి బస్సులను ప్రారంభించగా వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు పలు గ్రామాలలో పార్టీ ఇన్చార్జిలు మున్సిపల్ పరిధిలోని వార్డులలో వార్డు కౌన్సిలర్లు తదితరులు తమ అనుచర గణంతో తరలి వెళ్లారు.

# పుస్తెల తాడు చోరీ చేసిన వ్యక్తి రిమాండ్

చందుర్తి ప్రభాతవార్త:

పుస్తెల తాడు, ఫోన్ చోరీ చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు చందుర్తి ఎస్సై జిల్లెల్ల రమేష్ తెలిపారు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన భైరగోని అనిత అనే మహిళకు చెందిన 2.5 తులాల పుస్తెల తాడు, సెల్ ఫోన్ ను 24.09.2025 రోజున తెల్లవారుజామున ఇంట్లో చొరబడి గుర్తు తెలియని వ్యక్తి దొంగతనం చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా, అదే మర్రిగడ్డ గ్రామానికి చెందిన గసికంటి మహేందర్ అనే వ్యక్తి దొంగతనం చేసినట్లు నిర్ధారించారు. విచారణలో సనుగుల కు చెందిన తన బంధువు జలపతి సహాయం తో అతడు ముత్తూట్ ఫైనాన్స్ లో పెట్టి 2 లక్షల 40 వేల రూపాయల లోన్ తీసుకున్నట్లు తెలిపాడు. కేసు విచారణలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ కాదాసు రవి ని ఎస్సై రమేష్ ప్రత్యేకంగా అభినందించారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేసి,విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేసి, విద్యాశాఖకు మంత్రిని నియమించాలని గాంధీ చౌరస్తా దగ్గర రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ ఒక రాష్ట్ర అభివృద్ధి విద్యపై ఆధారపడి ఉంటుందని, విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిరక్ష్యంగ్లం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి నియామకం జరగకపోవడం వల్ల విద్యారంగానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. అందువల్ల వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యం కావడం వల్ల అనేక మంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జమ్మికుంట నగర కార్యదర్శి నిరూప్,మున్నా,శశాంక్, ఆరిఫ్, రోహిత్, ఆఫ్రిది, రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-తహసీల్దార్ కార్యాలయంప్రారంభించిన జిల్లా కలెక్టర్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:



విస్తృత సదుపాయాలతో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.సోమవారం తంగళ్ళపల్లి తహసీల్దార్ కార్యాలయానికి కేటాయించిన నూతన భవనాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గడ్డం స్వరూప రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాత భవనంలోకొనసాగుతున్న కార్యాలయాన్ని విశాలమైన, ఆధునిక సదుపాయాలతో కూడిన నూతన భవనంలోకి మార్చడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ కార్యాలయాలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజలకు అందించే ప్రతి సేవలో పారదర్శకత ఉండాలని, ఫైళ్లను ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సమయపాలనతో సేవలు అం దించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విస్తృత స్థలంతో, సౌకర్యవంతమైన వాతా వరణంతో ఈ నూతన కార్యాలయం ద్వారా ప్రజలు సులభంగా తమ పనులను పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించే విధంగా ప్రతి అధికారి పని చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి,వ్యవసాయ మా ర్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నర్సింగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు...

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరి శెట్టి విజయ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ కోరారు. సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం గజ సింగవరం సముద్ర లింగాపురం దమ్మన్నపేట గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలలో తహసీల్దార్ మారుతి రెడ్డి గ్రామ సర్పంచ్ లు ఉమ్మారెడ్డి విమల, కమ్మరి గంగ సాయవ్వ, దుంపల చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు పర్ష హనుమాన్లు, కొమిరిశెట్టి తిరుపతి, రామచంద్రారెడ్డి లతోపాటు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సోమవారం ప్రజావాణి నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 218 దరఖాస్తులను స్వీకరించారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. గత ప్రజావాణిలో పెండింగ్ ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రములోని బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు పండ్లు పంపిణి చేశారు.విజన్ ఉన్న గొప్ప నాయకుడు చంద్రబాబు అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు అన్నాడి నరేందర్ రెడ్డి,ఎర్రోజు కిషన్,కాసుపాక మైసయ్య,రాజు తదితరులు ఉన్నారు.

## మండల తహసీల్దార్‌కు సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ఇల్లంతకుంట మండల నూతన తహసీల్దార్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన సురేష్ ను అంబేద్కర్ సంఘ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘ మండల అధ్యక్షులు తడకపల్లి భూమయ్య,ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు మంద రాజు, రాష్ట్ర బాధ్యులు గుండేటి రాజు,ఉపాధ్యక్షులు కాసుపాక సురేష్,దమ్మని మోహన్,కొట్టెపెల్లి బాబు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌డేలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త:

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 22 ఫిర్యాదులు స్వీకరించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రీవెన్స్ డే లో వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.



# సిరిసిల్ల వార్త



## సమస్యల పరిష్కారం కోసం వార్డుల సందర్శన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



ప్రజా సమస్యలే పరిష్కారంగా వార్డు సందర్శన కార్యక్రమమని పెద్ద లింగాపూర్ సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా 3,4 వార్డులను సోమవారం పాలకవర్గ సభ్యులతో సందర్శించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మురికి కాలువలోఎలాంటి చెత్త వేయరాదని సూచించారు.వేసవి దృష్ట్యా నీటిని వృధా చేయకూడదని కోరారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ ఎల్లవేని రమేష్,వార్డు సభ్యులు బండారి రాణి,లింగంపల్లి అనిల్ కుమార్,గోడిసెల రజనీకాంత్,దర్శనం మరియా,జనగం శ్రీనివాస్,ఆశాలు మల్లవ్వ భాగ్య, సిబ్బంది బాబు,దుర్గ ప్రసాద్,లత తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ సోమవారం ప్రారంభించారు. వేసవి మండుతున్న దృష్ట్యా ప్రయాణికుల దాహార్తి తీర్చాలనే లక్ష్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కమ్మరి రాజారాం లతోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని పెద్దమ్మ అటవీ స్టేజి నందు నాగంపేట త్రినేత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరి శెట్టి విజయ, తహసిల్దార్ మారుతి రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గద్దల గణేష్ బిట్ల దేవరాజ్ సంతోష్ లోతోపాటు నాయకులు పర్ష హనుమాన్లు, కొమిరి శెట్టి తిరుపతి, పూజ భూమరాజం, భూక్య మోహన్, ఏఎన్ఎం రాణి లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## సాహిత్యం ద్వారా సమాజంలో మార్పు

ప్రముఖ కవి ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సాహిత్యం ద్వారా సమాజంలో మార్పు, అనుభవాలతో భావాలు పుడతాయని ప్రముఖ కవి ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థిని ఆట వెలది పద్యాలతో కృషి శతకం ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పద్య జగత్తులో పర్సకుర్మ రిషిక రాసిన కృషి శతకం చరిత్రలో నిలిచి పోతుందని అన్నారు. ప్రముఖ కవి ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.రామాయణ, భారత అంశాల కథలతో విద్యార్థులను అలరిం చారు. శతక పద్యాలు జీవితంలో మర్చిపోరని, పద్యాలు వినిపించి, పద్య పరిమ ళాలను పంచారు. బాలకవయిత్రి పర్సకుర్మ రిషిత "కృషి శతకం" తో పాటు మరిన్ని రచనలు రావాలని, అప్పుడే లింగన్నపేట పాఠశాల ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం, గ్రామ సర్పంచ్ పిట్ల ఎల్లయ్య,ప్రముఖ బాలసాహితీవేత్త గరిపల్లి అశోక్, ప్రముఖ కవి వాసరవేణి పర్శరాములు,మా సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్ యాదవ్‌లతో పాటు ఉపాధ్యాయులు కాల్వ రాజయ్య, మర్గల రాజేశ్, శీల కుమార్, రాజు, రమేశ్, రవిందర్, ముత్యాల నరేందర్, రాంరెడ్డి, నరేశ్, శ్రీనివాస్, దివ్య, జ్యోతి, సుజాత లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జైత్ర యాత్రకు తరలిన పార్టీ శ్రేణులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ఉద్యమ నేత కె సి ఆర్ పాల్గొనబోయే జగిత్యాల జైత్రయాత్రకు బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు మండల నుండి తరలి వెళ్లారు. సోమవారం జగిత్యాలలో ఐదు గంటల ప్రాంతంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీలో తన భారీ అనుచర ఘనముతో బి ఆర్ ఎస్ పార్టీలో చేరబోయే సభకు కేసిఆర్ తో పాటు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీష్ రావు వివిధ జిల్లాల ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు పాల్గొనే సభకు మండలం నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమమే ఊపిరిగా తెలంగాణ సాధన కోసం అహర్నిశలు కృషి చేసి రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే అగ్ర భాగాన నిలిపిన కేసీఆర్ తిరిగి జగిత్యాల జయతి నుండి అధికారం చేపట్టబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నడుస్తున్న పాలనకు ఈ సభ ద్వారా ప్రజలు తీర్పు ఇవ్వబోతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాల రామారావు, దీకొండ భూమేష్ కుమార్,పార్టీ శ్రేణులు పారుపల్లి గుణపతి, బోయిని రాజమల్లయ్య, మొలుగూరి అంజయ్య గౌడ్, జూపల్లి సందీప్ రావు, శూర శ్యామ్, గొట్టం మహేష్, కాంపల్లి రాజు, గందే మల్లికార్జున్, లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పలువురు తరలి వెళ్లారు.తలపెట్టిన సభకు సుల్తానాబాద్ మండలం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ప్రతి గ్రామం నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు కాటారంలో నిర్వహించే సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ఇతర మంత్రులు పాల్గొని తమ సందేశాన్ని వినిపిస్తారని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ వాహనాలలో భారీగా తరలి వెళ్లారు. మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ జెండా ఊపి బస్సులను ప్రారంభించగా వివిధ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు పలు గ్రామాలలో పార్టీ ఇన్చార్జిలు మున్సిపల్ పరిధిలోని వార్డులలో వార్డు కౌన్సిలర్లు తదితరులు తమ అనుచర గణంతో తరలి వెళ్లారు.

## సాహితీవేత్త తూము నర్సయ్య కృషి అభినందనీయం

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**'నేను మీ నాను' పుస్తక రచయితకు కలెక్టర్ ప్రత్యేక ప్రశంసలు**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ప్రముఖ రచయిత, వ్యాఖ్యాత తూము నర్సయ్య సాహితీ రంగంలో చేస్తున్న కృషిని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. సోమవారం కలెక్టరేట్‌లో తూము నర్సయ్య రచించిన 'నేను మీ నాను' పుస్తకాన్ని పరిశీలించిన కలెక్టర్, ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా స్థాయి అధికారిక కార్యక్రమాలకు నర్సయ్య వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ తన వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుంటున్నారని కొనియాడారు. నర్సయ్య కవితలు సామాజిక స్పృహను, మానవ విలువలను మరియు ప్రకృతి సౌందర్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని ప్రశంసించారు. క్లిష్టమైన భావాలను సైతం సామాన్యులకు అర్థమయ్యేలా సరళమైన పదాలతో వ్యక్తీకరించడం ఆయన ప్రత్యేకత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో నర్సయ్య మరిన్ని కవితా సంపుటాలను వెలువరించి సాహితీ రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు.

## కాటారం సభకు పెద్దపల్లి నుండి భారీగా తరలివెళ్లిన శాంతినగర్ నాయకులు, ప్రజలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాటారం బహిరంగ సభ విజయవంతం చేయడంలో భాగంగా, పెద్దపల్లి పట్టణం 21వ వార్డు శాంతినగర్ ప్రజలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ప్రత్యేక చొరవతో శాంతినగర్ నుండి నాయకులు, ప్రజలు వాహనాల్లో కాటారం చేరుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కాటారం ప్రాంతం జనసంద్రంగా మారింది. ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ భారీ ప్రయాణం సాగింది. నాయకుల ఉత్సాహం, ప్రజల భాగస్వామ్యంతో పెద్దపల్లి నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు సభకు హాజరైనట్లు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య తెలిపారు.

## సీఎం సభకు భారీగా వెళ్లిన ఓదెల కాంగ్రెస్ శ్రేణులు

ఓదెల,ప్రభాతవార్త:



మంథని నియోజకవర్గం కాటారంలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు ఓదెల మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు ఈ కార్యక్రమనికి ప్రభుత్వ విప్పు, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి , ముఖ్య నాయకులు, సర్పంచుల ఆధ్వర్యంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంటోందని తెలిపారు.

## అభివృద్ధి ఓర్వలేకనే విమర్శలు

**మాజీ మంత్రి కొప్పుల వ్యాఖ్యలు ఖండించిన కాంగ్రెస్ నాయకులు**

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ధర్మపురి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. మండల కేంద్రంలోని ఓ కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై మాజీ మంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అనవర్శమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కొప్పుల ఈశ్వర్ పది సంవత్సరాలు మంత్రి పదవిలో ఉన్నప్పటికీ చేయలేని అభివృద్ధిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రెండు సంవత్సరాల కాలంలోనే చేస్తున్నారని అన్నారు. ధర్మపురిలో జరుగుతున్న అభివృద్ధి పనులకే నిదర్శనంగా ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 15 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్, సర్పంచులు కాసారపు భవాని, అరవింద్ గౌడ్, మ్యాక్ స్వామి, కాసం రాజశేఖర్, కాషా అంజలి గంగాధర్, జెల్ల అఖిల అనిల్, బుర్ర సుధారాణి భూమయ్య, మార్కెట్ డైరెక్టర్లు అత్తెన శివయ్య, ఊటూరి సతీష్, నాయకులు కొండ వెంకటేష్ గౌడ్, నేరెళ్ల మహేష్, చెవులమద్ది గంగాధర్, రమేష్, నల్ల విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



## స్వశక్తి సంఘాల పుస్తకాల నిర్వహణ సక్రమంగా ఉండాలి

### -జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ అధికారి యం. రఘువరణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మహిళా స్వశక్తి సంఘాల పుస్తకాలకు సంబందించి సక్రమంగా వ్రాసేలా చూడాలని, అందుకోసం ప్రతి సంఘానికి ఒక బుక్ కిపర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణ భివృద్ధి సంస్థ అధికారి యం. రఘువరణ్ అన్నారు. ఈరోజు జిల్లా కేంద్రంలో జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో అడిట్ సీ. ఆర్. పి. ల సమీక్ష సమావేశం లో అయన మాట్లాడుతు స్వశక్తి సంఘాల ఆర్థిక లావాదేవీలు,, బ్యాంక్ లింకేజి, స్త్రీనిధి, అంతర్గత పొదుపులు, అప్పుల నిర్వహణ ఏ నెలకు ఆ నెల ప్రతి సభ్యురాలి వారీగా పుస్తకాలల్లో నమోదు చేయాలనీ, ఇట్టి నిర్వహణను ఆయా గ్రామ సంఘాల వారు, వి ఓ ఏ లు, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు పర్యవేక్షణ చేయాలనీ అన్నారు. ఇట్టి సమావేశం లో జిల్లా డిపియం రమేష్, ఎపియం వి. గంగాధర్, జిల్లా సీ. బీ. ఓ. ఆడిటర్లు యం. దాస్, కే. దేవయ్య, ఎస్. సంతోష్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు డి. సరోజన, కార్యదర్శి ఆమనీ, 22మంది సీ. ఆర్. పి లు హాజరువ్వడం జరిగినది.

## పొలాసలో వైభవంగా అక్షయ తృతీయ వేడుకలు

### -మహాదేవునికి అన్న పూజ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలోని చారిత్రాత్మక సహస్ర లింగాల దేవాలయంలో అక్షయ తృతీయ పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. సోమవారం ఉదయం నుండే ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, పూజలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో ఉత్సవమూర్తులైన ముగ్గురమ్మల వారికి శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహాదేవునికి అత్యంత ప్రీతిపాత్రమైన అన్న పూజను భక్తిశ్రద్ధలతో జరిపారు. స్వామివారిని రంగురంగుల పుష్పాలతో మనోహరంగా అలంకరించి, ధూపదీప నైవేద్యాల అనంతరం మంగళహారతులు సమర్పించారు. అక్షయ తృతీయ కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో ఆలయ నిర్వాహకులు నలామాసు గంగాధర్, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు గ్రామానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రెండవ విడత రైతు భరోసా నిధులు విడుదల

జూలపల్లి,ప్రభాతవార్త:

2004-2026 సోమవారం రోజున అబ్బాపూర్,వడ్కపూర్ రైతువేదిక నందు రైతులు శ్రవణ దృశ్య మాధ్యమం ద్వారా తెలం గాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిచే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నుస్తూర్ పల్లి గ్రామం నందు రెండో దఫా రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం వీక్షించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో భాగంగా భూసార పరీక్షల పై అవగాహణ,నేల ఆరోగ్యం వాలంటీర్ల నియామకం,సూక్ష్మపోషకాల అవశ్యకత,అవర్తన పంటల ప్రాముఖ్యత అంశాల పైన శాస్త్రవేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష,సర్పంచ్ దండె వెంకటేశ్వర్లు, ఏఈఓ డి. శ్రీవాణి,రాకేష్,కిరణ్మయి,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షుడిగా పొన్నం శ్రీనివాస్

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ కరీంనగర్ జిల్లా హడాక్ కమిటీ అధ్యక్షుడిగా పొన్నం శ్రీనివాస్ ఎన్నికయ్యారు. స్థానిక విద్యానగర్ శ్రీరామ ఆలయంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి జనగామ తిరుపతి,పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రక్రియలో ఉపాధ్యక్షుడిగా రాజా నరేష్ రెడ్డి, సెక్రటరీగా సంతోష్ రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఏబీఏపీ గౌరవ అధ్యక్షులు వల్ల రవీందర్ రెడ్డి హాజర య్యారు. ట్రెజరర్గా టీ శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీ గా మారక శ్రీనివాస్,డిస్ట్రిక్ కామాండెంట్ గా. కరుణాకర్, ఈసీ మెంబర్ గా కిరణ్,సత్తిష్, దీపక్,సురేష్, లక్ష్మన్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంత ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ అయ్యప్ప ధర్మ ప్రచార కార్యక్రమాలను పకడ్బందీగా ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు..

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో



పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా,వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 238 దరఖాస్తులు రాగా.. అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 59 వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త బసవేశ్వరుడు

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

వందల ఏళ్ల కిందటే కుల, లింగ, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడి,తన బోధనలతో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసిన మహనీయుడు,గొప్ప సంఘస సంస్కర్త బసవేశ్వరుడని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. సోమవారం




కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బసవేశ్వరుడి జయంతి నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి,కలెక్టర్ సహా ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కలెక్టర్ మాట్లాడుతూ బసవేశ్వరుడు చెప్పినట్లువిద్యను నమ్ముకుని మనమంతా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, ఉన్నత అధికారులు,వీరశైవ లింగాయత్ ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు న్యాలమడుగు శంకరయ్య, 9వ డివిజన్ కార్పొరేటర్ పడిశెట్టి వసంత లక్ష్మి, ౖ భూమయ్య, లుక్కా రాజేశం, గాజుల స్వప్న, కరుణాకర్, అంజయ్య,ఆంజనేయులు, బాకం సంతోష్,రాజేందర్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలి

### పూర్వ విద్యార్థులను కోరిన నాటి ఉపాధ్యాయులు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రం లో 200405వ సంవత్సరంనకు చెందిన 10 వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం స్థానిక



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ హాజరయ్యారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానం చేసి మెమెంటోలతో సత్కరించుకున్నారు. నాటి బాల్య కాల స్మృతులుతులను గుర్తుకు చేసుకున్నారు. బోధించిన గురువులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న మీరు, మీకు విద్యను బోధించిన మేము అదృష్టవంతులం. మీరు తోచినంతలో సమయం కేటా యించి ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలని, కుదిరినంతలో సమాజ సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపతి రెడ్డి, నర్సింహా రెడ్డి, వీరాచారి, సంజీవ రావ్, సూర్య నారాయణ మూర్తి, హరి శంకర్, ఆఫీస్ సబార్డినేట్ అంజయ్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తండ్రి నల్ల నారాయణరెడ్డి మృతి చెందగా వారి స్వగ్రామం పెద్దపల్లి మండలంలోని ముత్తారం గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు



పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, ఎర్రం సతీష్ రెడ్డి, ముద్దమల్ల రవి, బొంగోని వీరన్న, మర్రి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి ప్లీనరీని విజయవంతం చేయండి

### తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు పిలుపు

నేలకొండపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

మే 12వ తేదీన హైదరాబాదు లోని జలవిహార్ నందు జరగనున్న తెలంగాణ జన సమితి పార్టీ 4వ ప్లీనరీ మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గోపగాని శంకరరావు పిలుపు నిచ్చారు. సోమవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు తెలంగాణ జన సమితి ప్లీనరీ మహాసభ కరపత్రాలను ఆయన ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపగాని శంకరరావు మాట్లాడుతూ తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడి సాధించుకున్నట్లు చెప్పారు. మే 12వ తేదీన జరగనున్న ప్లీనరీతో మరింత ఉత్సాహంగా తెలంగాణ జన సమితి పార్టీ కార్యకర్తలు పని చేసి గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని ఆయన చెప్పారు. అధిక సంఖ్యలో తెలంగాణ జన సమితి ప్లీనరీ మహాసభకు పార్టీ శ్రేణులు తరలి వెళ్లి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మందడి వెంకటేశ్వరరావు, మండల నాయకులు తీగ రాములు, పగిడి ధనమూర్తి, కస్తూరి ములుసూరు, గుగులోతు ఆంజనేయులు, సురగాని యాకయ్య, అమ్మటి వెంకటేశ్వర్లు, కల్లపూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

## అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

### వైస్ చాన్సలర్ ఉమేష్ కుమార్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

అగ్ని ప్రమాదాలను నివారించడానికి భవిష్యత్తు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అందరూ సంసిద్ధులై ఉంటేనే ప్రమాదాలను నివారించవచ్చుని శాతవాహన విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ తెలియజేశారు. సోమవారం శాతవాహన విశ్వవిద్యాలయంలో ప్రగతి పథంలో తెలంగాణ అగ్నిమాపక శాఖ సంసిద్ధత అనే అంశంపై తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ శాఖ నిర్వహించిన అగ్నిమాపక భద్రత వారోత్సవాల లో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లైబ్రరీ ఆడిటోరి యంలో రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ముఖ్యఅతిథి వైస్ చాన్సలర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాన్ని అగ్ని ప్రమాదాల నుండి కాపాడుకో వడానికి, ప్రత్యేకంగా పర్యావరణాన్ని కాపాడుకోవడానికి, వివిధ రకాల జంతువులను రక్షి ంచడానికి ప్రమాదాల నివారణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ పైప్లైన్ సాయంతో విశ్వవిద్యాలయంలోని ప్రధాన కళాశాలల వద్ద వాటర్ పాయింట్స్ పెట్టామని తెలిపారు. దీంతో అగ్ని ప్రమాదాలను కొంతవరకు నివారించడం సులభమవుతుందన్నారు. ప్రత్యేక అతిథి జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వసతి గృహాలలో, ప్రయోగశాలలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముంద జాగ్రత్త తోనే ప్రమాదాలను నివారించవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. డి.హరికాంత్,డా. ఎస్. రామకాంత్ , డా. కె. పద్మావతి ఆర్ట్స్, విద్యార్థులు,పాల్గొన్నారు.



## సమ్మర్ డ్యాన్స్ క్యాంప్ ను ప్రారంభించిన జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

పాఠశాలలు,కాలేజీలకు వేసవి సెలవుల సందర్భంగా ఆశిష్ స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో సమ్మర్ డాన్స్ క్యాంపును జమ్మికుంట పట్టణంలోని కృష్ణ కాలనీలో సోమవారం జమ్మికుంట టౌన్ సిఐ రామకృష్ణ ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఆశిష్ స్కూల్ ఆఫ్ డాన్స్ అధినేత బూడిద ఆశిష్ రంగంలో వందలాది సినిమాలకు అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ గా పనిచేసిన గొప్ప అనుభవం ఉందని అభిన దిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థిని, విద్యార్థులు వేసవి సెలవుల సందర్భంగా బావులలో ఈతలకు వెళ్లి ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, మొబైల్ ఫోన్స్ ఆకర్షితులు కాకుండా సన్మార్గంలో వెళ్లేందుకు క్రమశిక్షణతో కూడిన చదువుతో పాటు డాన్స్ కళ స్నేహభావాన్ని పెంపొందించడానికి శారీరక మానసిక ఉల్లాసానికి డ్యాన్స్ దోహదప డుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు), 27వ వార్డు కౌన్సిలర్శీలం శ్రీనివాస్, టీపీసీసీ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ సాయిని రవి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్,12 వ వార్డ్ కౌన్సిలర్ చింపు రమ,దిడ్డీ రాము,18 వ వార్డ్ కౌన్సిలర్ కుతాడి తిరుపతి, గడ్డం దిక్షీ తేవల్లకొండ రమేష్ పాతకాల ప్రవీణ్ ఇమ్మడి సతీష్ మంద వేణు దొడ్డే సదానందం పాల్గొన్నారు.



## సీఎం బహిరంగ సభకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ నేతలు.

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్ర వారి ఆధ్వర్యంలో సోమవారం కాటారంలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ



సభకు మండల కాంగ్రెస్ నేతలు 150 వాహనాలలో 400 మంది నాయకులతో తరలి వెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సును జయప్రదం చేయండి..

### ఏప్రిల్ 30న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు..

*కమలాపూర్: ప్రభాతవార్త.*

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 30న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర విద్యా సదస్సు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కమలాపూర్‌లో ఉపాధ్యాయులతో కలిసి సదస్సు గోడపత్రిక, ప్రచార కరపత్రాన్ని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్యాల రఘుపతి ఆవిష్కరించారు.

**ప్రభుత్వ బడులు మూతపడుతున్నాయి:** విద్యారంగం సంక్షోభంలో ఉంది గోడపత్రిక ఆవిష్కరణ సందర్భంగా ముత్యాల రఘుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం తీవ్రమైన సంక్షోభంలో ఉందన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో వందల సంఖ్యలో ప్రభుత్వ బడులు మూసివేతకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమానమైన విద్యను అందించకుండా వివిధ రకాల పాఠశాలలను నెలకొల్పి అసమాన విద్యను అందిస్తూ పాలకవర్గాలు సమాజంలో అంతరాలు పెంచుతున్నాయని విమర్శించారు. విద్యను అందరికీ సమానంగా అందించాలనే గురుతర బాధ్యత నుండి ప్రభుత్వం తప్పుకున్నట్లుగా ఉందని అన్నారు. పేదవాడి పిల్లలకు ఒక రకం బడి, ధనవంతుల పిల్లలకు మరో రకం బడి ఉండడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఊరికి ఒకే బడి ఉండాలనే నినాదం నేడు కనుమరుగైపోతోందని, దీనివల్ల గ్రామీణ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

**ప్రత్యామ్నాయ విద్యా విధానం కోసమే సదస్సు**

ఇట్లాంటి సందర్భంలో రాష్ట్రంలో అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందే విధంగా నైబర్‌హుడ్ స్కూల్స్, కామన్ స్కూల్ విద్యా విధానం ప్రవేశపెట్టాలనే ప్రత్యామ్నాయ విద్యా విధానాన్ని ఆకాంక్షి స్తూ రాష్ట్ర విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇది కేవలం ఉపాధ్యాయుల సమస్య కాదని, సమాజంలో ప్రతి బిడ్డ భవిష్యత్తుకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ వల్ల సామాన్యులకు చదువు దూరమవుతోందని, దీనిపై విస్తృత చర్చ జరగాల్సిన అవసరం ఉందని అన్నారు.

**ప్రముఖుల హాజరు: కీలక అంశాలపై ప్రసంగాలు**

రాష్ట్ర విద్యా సదస్సుకు ముఖ్య అతిథిగా పాఠశాల విద్యాశాఖ సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్ , గౌరవ అతిథిగా తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు ప్రొఫెసర్ కోదండరాం హాజరుకానున్నారు. సదస్సులో "నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ విలువలు" అనే అంశంపై ఏఐఎఫ్ఆర్టీఈ జాతీయ అధ్యక్ష వర్గ సభ్యులు ప్రొఫెసర్ హరగోపాల్ ప్రసంగిస్తారు. తెలంగాణలో అసమాన విద్య విద్యారంగంలో సంక్షేమం"పై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చింతగింది కాశీం, "పశ్చిమాషియా యుద్ధం ప్రపంచ రాజకీయాలు" అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు కే.శ్రీనివాస్ ప్రసంగించనున్నారని తెలిపారు. ఈ సదస్సులో విద్యా విధానంలోని లోటుపాట్లపై, ప్రభుత్వ బడులను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతపై, ఉపాధ్యాయ సమస్యలపై లోతైన చర్చ జరుగుతుందని రఘుపతి పేర్కొన్నారు.

**విద్యాభిమానులు తరలిరావాలి**

టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభిమానులు, ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో కదిలి విజయవంతం చేయాలని కోరారు. విద్యను కాపాడుకోవడం అంటే భవిష్యత్ తరాలను కాపాడుకోవడమేనని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ సదస్సులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర విద్యా సదస్సు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాటూరి శివప్రసాద్, టిపిటిఎఫ్ నాయకులు నిగ్గుల భిక్షపతి, అంకతి శైలజ, సునిత, స్వప్న, కుతీజ, టీచర్లు కృష్ణకుమార్ నాయుడు, సదానందం, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## దుబ్బ మల్లికార్జునస్వామి దేవస్థానం కమిటీని సన్మానించిన ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం పరిధిలో ఉన్న శ్రీదుబ్బ మల్లికార్జున స్వామి దేవస్థానం పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు



శ్రీదుబ్బ మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ ముద్దమల్ల రవీందర్, పాలకవర్గానికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చైర్మన్ ఇంగిలే రామా రావు మాట్లాడుతూ మహిమాన్వితమైన దుబ్బ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. చైర్మన్ అలాగే పాలకవర్గం వారికి వారి కుటుంబానికి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఇవ్వాలని ఆ దేవుని ప్రార్థించారు. దేవస్థానానికి వచ్చేటటువంటి భక్తులకు ప్రజలకు అన్ని రకాల వసతులు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని దేవస్థానం ఇంకా మరింత అభివృద్ధి పథంలో ముందుకు పాలకవర్గం తీసుకువెళ్లాలని కోరారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, శ్రీనివాస్ అశోక్, నెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

తమ కోర్కెల సాధన కోసం 22 నుండి చేపట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం హుజురాబాద్ ఆర్టీసీ డిపో గేటు ముందు కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక జేఏసి చైర్మన్ టి. శివ దయాల్ సింగ్ మాట్లాడుతూ... ప్రభుత్వం వెంటనే కార్మికులకు ఇచ్చిన



హామీలను నిలబెట్టుకోవాలని, కార్మికుల కోర్కెలను ఆమోదించాలని అన్నారు. ఈ గేటు ధర్నాలో వైస్ చైర్మన్ ఎం. రమేష్, సహదారులు ఏవి. రాజం, కన్వీనర్ సాధుల కిషోర్, బి. రమేష్, మీడియా కన్వీనర్ బి. తిరుపతి, కో కన్వీనర్ వి. శ్రీలత, బి. శ్రీదేవి, జి. వనజా రెడ్డి, ఆర్. వసంత, పి. భాగ్యలక్ష్మి, విఆర్ లక్ష్మి, టి. ధనలక్ష్మి, శ్రీలత, టి. ప్రభావతి, ఏఎం. కరుణ, ఎం. సుమలత, ఎం. సత్యమ్మ, కే. సుమలత, స్వర్ణలత, టి. జ్యోతి, బి. లలిత, ఎస్. సంధ్య జి. మంజుల, రమేష్, రాజబాబు, నరేష్, ఏ. రమేష్, పిఎస్. ప్రసాద్, నితిన్, బిఎస్ఎన్ఎల్ గౌడ్, ఏ. రాజు, రవి, బి. కమలాకర్, ఏవి. భాస్కర్, దిలీప్, శంకర్ రెడ్డి, బికే స్వామి తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ ఫిలిం విడుదల చేసిన ఎస్సై.

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక పోలీస్ స్టేషన్ లో సోమవారం ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యములో ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఈదునూరి వర్షిత్, తన బృందం కలిసి రూపొందించిన ఆపరేషన్ !!బి అనే షార్ట్ ఫిలిం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్ మొదటా శక్తిగా అనిపించవచ్చు, కానీ అవి ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తును నాశనం చేస్తాయి. డ్రగ్స్ అలవాట్ల వల్ల తీవ్రమైన వ్యాధులు, మానసిక ఒత్తిడి, ఆర్థిక నష్టం, జీవిత అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఒక తప్పు నిర్ణయం మీ జీవితాన్ని పూర్తిగా మార్చివేయవచ్చు. డ్రగ్స్ నో చెప్పండి... జీవితానికి ఎస్ చెప్పండి.... మంచి స్నేహితులను ఎంచుకోండి, మీ లక్ష్యాలపై దృష్టి పెట్టండి. ఎవరికైనా డ్రగ్స్ సమస్య ఉంటే ,వారికి సహాయం చేయమని ప్రోత్సహించండి. తెలివిగా ఉండండి. సురక్షి తంగా ఉండండి. డ్రగ్స్ కు దూరంగా ఉండండి అని అన్నారు. ఈ కార్యక్రమములో ఆదర్శ యూత్ అధ్యక్షుడు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఈదునూరి నవీన్, వార్డ్ సభ్యులు చుక్క రాజు తదితరులు పాల్గొన్నారు.



## కోరపల్లి పాఠశాలలో సామాగ్రి, టీచింగ్ మెటీరియల్ ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని ఆకతాయిలు



హల్చల్ చేశారు. పాఠశాల తాళాలు పగులగొట్టి క్లాస్ రూమ్స్ లో ఉన్న సామాగ్రితో పాటు టీచింగ్ మెటీరియల్ ను ధ్వంసం చేశారు. నేడు ఉదయం పాఠశాలకు వచ్చిన సిబ్బంది తాళాలు పగులగొట్టి క్లాస్ రూమ్స్ లో సామాగ్రి ధ్వంసం అయి ఉండడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. కొంత మంది గంజాయి మత్తులో ఈ అరాచకం సృష్టించి ఉంటారని విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే టీచింగ్ మెటీరియల్ ధ్వంసం చేశారని వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, స్థానికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

కాంగ్రెస్ పార్టీ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం జరిగింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన నేరెళ్ల మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన



కార్యదర్శిగా తాళ్లపల్లి రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ జిల్లెల తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా టేకుల శ్రావణ్ లు ఎన్నుకోబడ్డారు. వీరిని నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. తమను నియమించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ లకు మహేందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. కాగా వీరి నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, హర్షం వ్యక్తం చేశారు.

# జగిత్యాలకు బీఆర్ఎస్ నేతల జైత్రయాత్ర



### కేసీఆర్ సభకు హాజరుకానున్న రామగుండం నాయకులు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** జగిత్యాలలో నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు రామగుండం నియోజకవర్గం నేతలు జైత్రయాత్రగా బయలుదేరారు. పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ సభలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర నాయకులు గోపు ఐల్లయ్య యాదవ్, 6వ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్యామని ర మేష్ ఆధ్వ ర్యంలో స్థానిక నేతలు పెద్ద ఎత్తున జగిత్యాలకు తరలివెళ్లారు. గంగానగర్ పట్టణ అధ్యక్షుడు అచ్చే వేణు, అల్లం ఐల్లయ్య, మేకల కొమురన్న, కలవేన రవీందర్, జనగామ బొడ్డు మహేందర్, సిద్ద తిరుపతి, అరెళ్ళ రవితేజ, జనగామ సంతోష్ తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల జైత్రయాత్ర సభను విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి ఈ సభ కీలకమని వారు పేర్కొన్నారు.

# యాదగిరి గౌడ్‌కు విద్యారత్న నేషనల్ అవార్డు

### -హైదరాబాద్‌లో ఘనంగా పురస్కార ప్రదానం
### -34 ఏళ్ల విద్యాసేవలకు గుర్తింపు



ఎన్టిపిసి, ప్రభాతవార్త: విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ బం దారపు యాదగిరి గౌడ్‌కు విద్యా రత్న నేషనల్ అవార్డు ప్రదానం చేశారు. బహుజన సాహిత్య అకా డమీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం హైదరాబాద్ సుంద రయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన 9వ తెలంగాణ రాష్ట్ర మహాసభలో ఈ అవార్డును అందజేశారు. విద్యారంగంలో గత 34 సంవత్స రాలుగా అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ జాతీయ పురస్కారాన్ని అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన పలు రంగాల్లో సేవలందించిన ప్రముఖులకు ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ కమిషనర్ దేశాల భూపాల్, ఎంఆర్‌ఓల స్టేట్ ఉమెన్ ప్రెసిడెంట్ రాధ, బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడుగచారు. కార్యక్రమంలో తెలంగాణ జానపద గాయకుడు గిద్దె రాంనర్సయ్యతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని, దీంతో బాధ్యత మరింత పెరిగిందని యాదగిరి గౌడ్ తెలిపారు. భవిష్యత్తులో విద్యా, సామాజిక సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా విశ్వభారతి విద్యాసంస్థల సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ట్రస్మా నాయకులు, బీఎస్ఏ పెద్దపల్లి జిల్లా బాధ్యులు బాదె వెంకటేశం సంతోషం వ్యక్తం చేశారు.

# మైనారిటీ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన

### జిల్లాలో 'వెల్ఫేర్ వీక' ప్రారంభం
### ఏప్రిల్ 26 వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు
### జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ కుమార్ నాయుడు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా వెల్ఫేర్ వీక్ సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్ కుమార్ నాయుడు మాట్లాడుతూ ఏప్రిల్ 20 నుంచి 26 వరకు నిర్వహించే వారం రోజుల కార్యాచరణను వివరించారు. ఏప్రిల్ 20న అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, 21న లబ్ధిదారులతో సమావేశాలు, మహిళలకు కుట్టు యంత్రాల పంపిణీ చేపడతామన్నారు. 22న యువతకు నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శక కార్యక్రమాలతో పాటు టీజీఎంఆర్ సంస్థల్లో మరమ్మతుల గుర్తింపు; 23న పేరెంట్‌టీచర్ సమావేశాలు; 24న ముస్లిం ఫకీర్, తుర్కా కాషా కమ్యూనిటీ సభ్యులతో సమావేశాలు, చర్చిల నిర్మాణాల పరిశీలన చేపడతామని వెల్లడించారు. అలాగే ఏప్రిల్ 25న మైనారిటీ మహిళలు, విధవలు, అనాథలతో సమావేశమై ఆర్థిక సహాయం విస్తరణ, చర్చిల్లో మరమ్మతులు, క్రీడా శిబిరాల ప్రారంభం చేస్తామని, చివరి రోజు ఏప్రిల్ 26న ర్యాలీలు, ఫోటో ప్రదర్శనలు, టీజీఎంఆర్ సంస్థల్లో ఖాళీల భర్తీకి "బడి బాట" కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ సనా ఫారూక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముషారఫ్, పాస్టర్స్ అధ్యక్షుడు డేవిడ్, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు


కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మంథని నియోజకవర్గంలో ఉన్న కాటారం గ్రామంలో జరగబోవు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో వెళ్లారు

# నిఘా నేత్రాలు వితరణ

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2005-2006 పూర్వ విద్యార్థులు నిఘా నేత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కీ॥శే.రాచర్ల సంతోష్ కుమార్ జ్ఞాపకార్థంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుల రాధా మైకి కెమెరాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోగరు శ్రీనివాస్, ఉప సర్పంచ్ జెల్ల శేఖర్ యాదవ్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరబెడితే ప్రమాదకరం

## -ఎస్సై రమేష్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల ప్రజలకు ,రైతులకు పోలీసుల విజ్ఞప్తి రోడ్లపై వడ్లను, మొక్కజొన్నలను ఆరబెట్టడం లేదా నేర్పడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోవడం లేదా తీవ్రమైన గాయాలు అయ్యే అవకాశం ఉందని పోత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ అన్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గుండ్లపల్లి నుండి గుంపుల గూడెం వరకు మరియు ఓదెల నుంచి కొలనూరు వరకు గల డబల్ రోడ్డు అదేవిధంగా ఇతర రహదారులపై మండలంలోని 22 గ్రామాల రైతులు వడ్లను, మొక్కజొన్నలను ఆరబెట్టడం లేదా నేర్పడం, సీడ్ మెల్ గడ్డిని రోడ్డుమీద వేయడం గాని వడ్ల కుప్పలపై పర్దాలు పరిచి రాళ్లు పెట్టరాదని వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించరాదు ఇలా వడ్లకుప్పలను రోడ్డుపై నేర్పడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని వీటికి తగు స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలని రోడ్లపై ధాన్యం పోసి వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ కేసులకు రూపాయలు 5000 జరిమానా ఉంటుందన్నారురోడ్లపై వడ్లను, మొక్క జొన్నలను ఆరబెట్టడం లేదా నేర్పడం, సీడ్ మెల్ గడ్డిని రోడ్డుమీద వేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతే అ కుప్పల యజమానులపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడునని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు.



# పెద్దపల్లి వార్త

# చలివేంద్రంను ప్రారంభించిన సర్పంచ్

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను సర్పంచ్ తోగరు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్స రం ఎండాకాలంలో గ్రామపంచాయతీ వారు ఆధ్వర్యంలో బస్ స్టాప్ కూడలిలో ప్రయాణికులకు, గ్రామస్తులకు తాగడానికి నీటి కొరత ఉండకూడదు అని చలివేంద్రం ఏర్పాటు చేయబడుతుంది అని దీనిని ప్రజలు సక్రమంగా వినియోగించుకుని దాహార్తిని తీర్చుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెల్ల కనుకయ్య, వార్డు సభ్యులు తీగల అశోక్, సంకెండ్ల శోభ చంద్రమోళి, కళ్లెపెల్లి స్వామి, కళ్లెపెల్లి మహేందర్, ఎంపీవో శేషయ్య సూరి, పంచాయతీ కార్యదర్శి తీగల సతీష్, మాజీ ఉప సర్పంచ్ అంజయ్య, బొజ్జ స్వామి, గుర్రం చంద్రయ్య, ఉప్పుల శ్రీనివాస్, వైద్య చిన్న బాల కృష్ణ, బండారపు అంజయ్య, బొజ్జ కనుకయ్య, నబి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## -సర్పంచ్ మ్యాడగొని శ్రీనివాస్ గౌడ్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



దళితుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం అని హనుమంతునిపేట సర్పంచ్ మ్యాడగొని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలోని ఎస్.సి సంఘానికి ఇచ్చిన మాట ప్రకారం డప్పులు, టీ షర్ట్స్ పంపిణీ చేశారు. గతంలో సంఘం సభ్యులకు ఇచ్చిన హామీ మేరకు సొంత ఖర్చులతో వీటిని సమకూర్చి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటానని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ఎస్.సి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ఘనంగా నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పెద్దపల్లి మున్సిపల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొప్పుల మురళి మాట్లాడుతూ.. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం జరిగిందని కొనియాడారు. ఈ వేడుకల్లో ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీనివాస్, అక్కపాక చందర్, వడ్డేపల్లి ఎల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయంలో పెద్ద జయంతికి విస్తృత ఏర్పాట్లు

## ఆలయ ఈవో ఆంజన రెడ్డి

మల్యాల/ ప్రభాతవార్త

రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మే 11 నుండి మూడు రోజులపాటు జరిగే పెద్ద హనుమాన్ జయంతికి విస్తృతంగా ఏర్పాట్లు చేసేందుకు గాను ఆలయ అధికారులు కసరత్తు మొదలుపెట్టారు, జయంతికి మూడు వారాలు గడువు ఉన్నప్పటికీ , గత జయంతి లో జరిగిన లోపాలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుండే ఆలయంలో చేపట్టవలసిన చర్యలపై దేవాలయ అధికారులు ఆలయంలో పరిశీలన జరుపుతున్నారు, ముఖ్యంగా కొండగట్టుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా , గత చిన్న జయంతి సందర్భంగా ఏర్పడ్డ లోటుపాట్లను ఈ జయంతికి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని గట్టిగా నిర్ణయించారు, పెద్ద



జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర నలుమూలల లక్షలాదిమంది హనుమాన్ దీక్షపరులు తమ దీక్షల విరమణకు కొండగట్టుకు వచ్చి స్వామివారి సన్నిధిలో మాల విరమణ చేసుకుంటారు, పూర్తిగా ఆలయం ఆధ్వర్యంలో జరిగే పెద్ద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు గాను ఏర్పాట్లపై ఇప్పటినుండే సన్నాహాలు మొదలుపెట్టారు, ఈ మేరకు సోమవారం కొండగట్టు ఆలయ ఈవో అంజన రెడ్డి ఆలయ పరిసర ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, మే 11, 12, 13 మూడు రోజులపాటు అత్యంత వైభవంగా ఉత్సవాలను నిర్వహించాలని, జయంతికి అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు కొండపైన తాగునీటి సదుపాయం క్యూ లైన్ ల ఏర్పాటు మరుగుదొడ్లు, శానిటేషన్ ప్రసాదాల సరఫరా లో ఎటువంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటామని ఈవో పేర్కొన్నారు, అంతేకాకుండా భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక సౌకర్యాల కల్పనకు సంబంధిత విభాగాల అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకుని పెద్ద హనుమాన్ జయంతిని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఈవో అంజనా రెడ్డి సూచించారు,

# చొప్పదండి వార్త



# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :



తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. సోమవారం గంగాధర మండలం మధురానగర్ లో హాక నిర్వాహకుడు జాగిరపు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాక ఫార్మర్స్ సర్వీస్ సెంటర్ ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..డీసీఎంఎస్, రైతు సేవా కేంద్రాల మాదిరిగానే హాక సర్వీస్ సెంటర్లో కూడా వ్యవసాయ సేవలు అందుతాయని తెలిపారు. రైతులు హాక సర్వీస్ సెంటర్లను వినియోగించుకొని వ్యవసాయ సేవలు పొందాలని సూచించారు .కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ ,సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, సర్పంచ్లు,కాడరి రేణుక కనుకయ్య,వేముల భాస్కర్,రెండ్ల శ్రీనివాస్,బాస వేణి శ్రీనివాస్, తూం రాజు, సత్తు కనుకయ్య, సాగి అజయ్ రావు,మేర్గ కొండయ్య, ప్రేమ్ కుమార్, మంత్రి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# శేఖర్ మరణం పత్రికా రంగానికి తీరనిలోటు

## సామాజికవేత్త తుడి లచ్చన్న

రామడుగు,ప్రభాతవార్త :

చొప్పదండి వార్త విలేఖరి సంబోజి శేఖర్ ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించడం తెలుసుకున్న సామాజిక వేత్త తుడి లచ్చన్న సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శి పదివేల రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో ఏలాంటి అవసరమైన తాను వెన్నంటే ఉంటానని మాట ఇచ్చారు. ప్రజల కోసం ప్రజల శ్రేయస్సు కోసం ఎప్పుడూ ముందు ఉంటూ ఎలాంటి సమస్య వచ్చినా ప్రజలే తనకు ముఖ్యమని సామాజికవేత్త లచ్చన్న పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎల్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# జేఎన్టీయూ విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్ మెంట్ లో ఉద్యోగాలు

రామగిరి ప్రభాతవార్త



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న పలువురు విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ లభించాయి. ప్లేస్మెంట్ సాధించిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ సోమవారం ఆయా కంపెనీల నియామక పత్రాలను అందజేసి అభినందించారు.జీబీబీ ప్రైవేట్ లిమిటెడ్లో సిఎన్ఎం విద్యార్థి కావలి దీక్షిత్కు రూ.12 లక్షల ప్యాకేజీ లభించగా, మెకానికల్ విద్యార్థిని పైడాకుల అలేఖ్యకు జిందాల్ సంస్థలో రూ.10.3 లక్షల ప్యాకేజీ వచ్చింది. మైనింగ్ విభాగానికి చెందిన యాదండ్ల శశాంక్ యాదవ్, మోహన్ గుగులోత్, మెకానికల్ విభాగానికి చెందిన లోకేశ్ బోడకు రూ.4 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు లభించాయి. అలాగే మెకానికల్ విద్యార్థి గరిదే దేవేందర్కు రూ.2.6 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం దక్కింది.ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఇప్పటివరకు మొత్తం 107 మంది విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ వచ్చినట్లు ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగ ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్ రెడ్డి, ప్లేస్మెంట్ సెల్ ఇంచార్జ్ కావ్య, పరిపాలనాధికారి సుమన్, పీడీ పింగళి కృష్ణారెడ్డి పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# పెద్దపల్లిలో శ్రీ వేంగమాంబ హోటల్ ప్రారంభం

## పాల్గొన్న ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వేంగమాంబ హోటల్, మెస్ ను సోమవారం ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్యతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ హోటల్ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ప్రారంభమైన ఈ హోటల్ ప్రజల ఆదరణ పొందాలని వారు ఆకాంక్షించారు.

# అంగన్వాడి చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

మల్యాల/ ప్రభాతవార్త



పోషణ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా మల్యాల మండల కేంద్రంలో అంగన్ వాడి కేంద్రాలలో గల చిన్నారులకు సోమవారం గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు, స్థానిక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన అంగన్వాడీ కేంద్రాల లబ్ధిదారులు చిన్నారులు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి వీరలక్ష్మి అన్నారు, పిల్లల పోష న పై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోని సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని అన్నారు, అనంతరం అంగన్వాడి కేంద్రాల చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా పిల్లలను ప్రత్యేక డ్రెస్ లో అలంకరణ చేసి గ్రాడ్యుయేషన్ పట్టాలు అందించి అభినందించారు, అంతేకాకుండా గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఏ సి డి పి ఓ అరవింద , ఏపీఎం దేవరాజ్, అంగన్వాడి సూపర్వైజర్లు శారద, పవిత్ర, పంచాయతీ ఈవో శ్రీకాంత్, హెల్త్ సూపర్వైజర్ రమణమ్మ తోపాటు ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

# కెసిఆర్ సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

మల్యాల/ ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో టిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు మల్యాల మండలం నుండి సోమవారం సాయంత్రం భారీ ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు, ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలలో పార్టీ శ్రేణులు, మహిళలు బస్సుల లో టిఆర్ఎస్ పార్టీ జెండాలను పట్టుకొని బయలుదేరి వెళ్లారు,

# ప్రముఖ ఫార్మా కంపెనీలో జాబ్ మేళా

చొప్పదండి,ప్రభాతవార్త:

ఈ నెల 23 వ తేదీన చొప్పదండి పట్టణంలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో హెటిరో ఫార్మా కంపెనీకి ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం పేర్కొంది. ఈ జాబ్ మేళా కు 2024, 2025 లో ఇంటర్ లో యంపిసి, బైపిసి పూర్తి చేసి 55 శాతం పొందిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 23న ఉదయం 9 గంటల వరకు తమ వెంట ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, పదవతరగతి, ఇంటర్ పాస్ అయిన ధృవీకరణ పత్రాలు తెచ్చుకోవాలని చెప్పారు.

# ఇంటి కల నెరవేర్చిన ఇందిరమ్మ పథకం

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**

వేములవాడ రూరల్ మండలంలోని వెంకటాంపల్లి మరియు మర్రిపల్లి గ్రామాల్లో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులను అభినందించి, నూతన వస్త్రాలను అందజేశారు. వెంకటాంపల్లి గ్రామానికి చెందిన మైలవరం సతమ్మ గారి గృహప్రవేశానికి ప్రత్యేకంగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భద్రత, గౌరవం, స్థిరత్వానికి ప్రతీకమని, అలాంటి గృహ భద్రతను నిరుపేదలకు అందించడమే ఇందిరమ్మ పథకానికి అసలు ఉద్దేశమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు దిశగా క్రమంగా ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి కార్యక్రమాలు ప్రజలకు నేరుగా ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ప్రతి పేద కుటుంబం సొంత ఇంటిలో నివసించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జరుగుతోందని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించడం ప్రత్యేకతగా నిలుస్తోందన్నారు. గృహప్రవేశం చేస్తున్న లబ్ధిదారుల వద్దకు స్వయంగా ప్రభుత్వం వెళ్ళి శుభాకాంక్షలు తెలియజేయడం సంతోషంగా



ఉందని తెలిపారు. రైతు సంక్షేమం విషయంలోనూ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ, పంటల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇటీవల రైతు భరోసా నిధుల పంపిణీ జరిగిందని, కాటారం సభలో మరో విడత నిధులను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. పక్కా ఇళ్లు కలిగినప్పుడు కుటుంబాల్లో భద్రతా భావం పెరుగుతుందని, పిల్లలకు చదువుకు మంచి వాతావరణం, మహిళలకు గౌరవప్రద జీవనం లభిస్తుందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న ఈ మార్పులు అభివృద్ధికి సంకేతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అవునూరి లక్ష్మి , ఉపసర్పంచ్ వెళిశాల పెద్ద మల్లేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, రూరల్ మండల అధ్యక్షుడు వకులాబరణం శ్రీనివాస్, సోయినేని కర్నాకర్ ,ఎడపల్లి అనిల్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ అభివృద్ధి అంశాలపై కేంద్ర మంత్రితో కీలక భేటీ

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**



వేములవాడ రూరల్ మండలం గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండలానికి చెందిన నాయకులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో మండల అభివృద్ధికి సంబంధించిన ముఖ్య అంశాలను మంత్రికి వివరించారు. గ్రామాల్లో దెబ్బతిన్న రహదారులు, తాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, వీధి దీపాల సమస్యలు మరియు ఇతర మౌలిక సదుపాయాల కొరత గురించి నాయకులు స్పష్టంగా తెలియజేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఉదాహరణలతో వివరించి తక్షణ పరిష్కారం అవసరమని విజ్ఞప్తి చేశారు. సమస్యలను శ్రద్ధగా విన్న బండి సంజయ్, సంబంధిత శాఖలతో చర్చించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కేంద్ర పథకాల ద్వారా అవసరమైన సహకారం అందించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తమ వినతిని స్వీకరించి సానుకూలంగా స్పందించినందుకు బూరుగుపల్లి పరమేష్, మండల ప్రజల తరఫున మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో హనుమాజిపేట సర్పంచ్ జంకే మధు , కడారి శ్రీనివాస్, మల్లికార్జున్, గౌతమ్, శేకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

**– స్వామివారిని దర్శించుకున్న 50వేల మంది భక్తులు**

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర భీమేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. గండా దీపంలో నూనె పోశారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## భీమన్న క్షేత్రంను దర్శించుకున్న సినీ నటి పూనమ్ కౌర్

**వేములవాడ, ప్రభాతవార్త:**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని సినీ నటి పూనమ్ కౌర్ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కోడె మొక్కు చెల్లించి, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందజేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## అన్నప్రసాద సత్రానికి రూ.50వేల విరాళం

**వేములవాడ, ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిత్య అన్నప్రసాద సత్రంకు హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన గన్ కోట రామకృష్ణయ్య విమల దంపతులు రూ.50వేల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని డిఈ రఘునందన్ ద్వారా ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మకు సమర్పించారు. ఆలయ అధికారులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి కుటుంబానికి శ్రీ స్వామివారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

## విహెచ్‌పి మంథని ప్రకండ అధ్యక్షుడిగా రావుల సతీష్

**మంథని ప్రభాతవార్త;**విశ్వహిందూ పరిషత్ మంథని ప్రఖండ అధ్యక్షుడిగా రావుల సతీష్ ఎన్నికయ్యారు. సోమవారం గోదావరిఖని లోని శారదా నగర్ విశ్వహిందూపరిషత్ భవన్ లో పెద్దపల్లి జిల్లా విశ్వ హిందూపరిషత్ ఆధ్వర్యం లో జరిగిన అభ్యాస వర్గ కార్యక్రమంలో మంథని ప్రకండ అధ్యక్షులు మిగిలిన బాధ్యులను ఎన్నుకున్నారు. తెలంగాణ ఉపాధ్యక్షులు న్యాలకొండ భాస్కర్ రావ్ కరీంనగర్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్ ప్రకటించారు మంథని ప్రకండ ఉపాధ్యక్షులు గా మదాడి నరేందర్ రెడ్డి,బోట్ల ఆంజనేయులు,దొరగోర్ల రవీందర్ ,సత్సంగ ప్రముక కొమురవెల్లి హరీష్ గుప్తా,ప్రధానకార్యదర్శి గా వడ్లకొండ శ్రావణ్ సహ కార్యదర్శి గా గుండా శ్రీనివాస్ .కజ్జం శ్యామ్, సత్సంగ్ సేవా ప్రముఖ్ సాయ షణ్ముఖ ప్రచార ప్రముఖ్ తూర్పాటి రాము, గోరక్ష ప్రముఖ్ నూక శ్రీనివాస్ మందిర్మట్ ప్రముఖ్ మెడగొని రాజమౌళి గౌడ్,ఈ కార్యక్రమం లో విశ్వ హిందూపరిషత్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం, జిల్లా సహ కార్యదర్శి అడిగొప్పుల రాజు బజరంగదల్ జిల్లా సంయోజక్ సంపత్ పాల్గొన్నారు ఈ బాధ్యతలకు సహకరించిన పెద్దపల్లి జిల్లా కార్యదర్శి నాగులమల్యాల సత్యం, ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా కు కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవాడ వార్త

## వేములవాడలో ఘనంగా ఏపీ సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు**

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లి లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కొనయా పల్లి లోని ఎల్లమ్మ దేవాలయంలో టిడిపి నాయకులు చింతలకోటి రామస్వామి గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో చంద్రబాబు నాయుడు పాత్ర ఎంతో కీలకమని ఆయన పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మిర్యాల భాస్కర్, గౌరీ శంకర్, ఈరెల్లి నర్సయ్య, వద్నాల సుధాకర్, తుమ్ రాజు, నీదురు మల్లేశం, గోనె మల్లారెడ్డి, సత్తు మల్లారెడ్డి, ఎల్లయ్య, పర్శరాములు, హనుమండ్లు,రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యను కార్పొరేటీకరణ చేయడం తగదు

**-టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చకినాల అనిల్ కుమార్**

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చకినాల అనిల్ కుమార్ పేర్కొన్నారు. ఏప్రిల్ 30వ తేదీన హైదరాబాద్ భాగలింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే విద్యా సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ వేములవాడ పట్టణంలో పోస్టర్ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దుమాల రమానాథరెడ్డి, అంజయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిషన్ రావు తో కలిసి మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కూల్స్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపిస్తానని చెప్పి గ్రామాలలో పాఠశాలలను సమీప పాఠశాలల్లో విలీనం చేస్తానని అనడం పేద ప్రజల విద్యకు గొడ్డలి పెట్టు అని పునరుద్ఘాటించారు. ఆకునూరి మురళి వంటి కుహనా మేధావులు ఇచ్చిన విద్యా కమిషన్ రిపోర్టును ఫెడరేషన్ పూర్తిగా వ్యతిరేకిస్తుంది అన్నారు. తరగతికి ఒక ఉపాధ్యాయుడిని ఇవ్వాలన్న డిమాండ్లను పక్కనపెట్టి ప్రయోగాల పేరుతో ప్రభుత్వ విద్యను దూరం చేస్తూ రాష్ట్ర బడ్జెట్లో ప్రతి ఏడు నిధులను తగ్గిస్తూ తీవ్రమైన నిరక్ష్యానికి గురిచేస్తుంది అన్నారు వీటిపై చర్చించేందుకు ఏప్రిల్ 30వ తేదీన హైదరాబాదులో నిర్వహించే విద్యా సదస్సుకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయ మేధావి వర్గం తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ బాధ్యులు మహేష్, తిరుపతి, అశోక్, శ్రీధర్, సంజీవ్ కుమార్, చకినాల భాస్కర్, రాజేందర్,వెంకటేశ్వర్లు,శ్రీనివాస్, సంతోష్, రజనీ రాణి, దేవేందర్ తదితరులు హాజరయ్యారు.

## జూలపల్లి తహసీల్దార్‌గా దత్తు ప్రసాద్

**జూలపల్లి,ప్రభాతవార్త:**పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల తహసీల్దార్ గా బీరుకూరి దత్తు ప్రసాద్ ను నియమిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ప్రస్తుతం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ సిరిపురం గిరి జగిత్యాల జిల్లాకు బదిలీ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ ఎన్.విజయ్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిసెక్షన్ కి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



# సీఎం సభ సాక్షిగా కలిసిపోయిన ఎంపీ, మంత్రులు

-కార్యకర్తల్లో నెలకొన్న సంతోషం

మంథని ప్రభాతవార్త:

గత కొంతకాలంగా రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, వంశీకృష్ణ మధ్య ఉన్న దూరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ సాక్షిగా దగ్గర అయింది. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంథని నియోజకవర్గం లోని కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజ్ సందర్శనలో భాగంగా కలుసుకున్న పెద్దపెల్లి ఎంపీ వంశీ, చెన్నూరు ఎమ్మెల్యే రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి, మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కలుసు కొని చెట్టా పట్టాలు వేసుకొని కలిసిపోవడం అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీల మధ్య గత కొంతకాలంగా అంతర్గతంగా దూరం ఏర్పడటంతో కార్య కర్తల్లో అయోమయం నెలకొంది. ఎంపీ వంశీకృష్ణ, కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి ఇటీవల కాలంలో కొన్ని సందర్భాల్లో మంథని పట్టణానికి విచ్చేసినను ఈ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వారికి కలవకుండా దూరంగా ఉండటం తెలిసిందే. ఇంతకు ముందు సరస్వతి పుష్కరాల్లో భాగంగా ఎంపీ పేరు ప్రోటో కాల్ ప్రకారం లేదని



ఆరోపణలు వచ్చాయి. ఈ మధ్యకాలంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మంథని పట్టణానికి విచ్చేసిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ దివంగత మాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా సోమవారం కాళేశ్వరంలో ముఖ్యమంత్రి సాక్షిగా ఈ ముగ్గురు నాయకులు కలిసి పోవడం అందరిని సంతోష పరిచింది. నాయకుల మధ్య సయోధ్య తో ఉంటే కార్యకర్తల సైతం సంతోషంగా ఉండే అవకాశం ఉంది. ఏదేమైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ సందర్భంగా ముగ్గురు నాయకులు కలిసి ఏర్పాట్లు చేయడం అందరి దృష్టిని ఆకట్టుకుంది.

# నిరుపేద హృదయాల్లో నిలిచిన మహానీయుడు మంత్రి దుద్దిల్ల

-కల్వచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ

రామగిరి ప్రభాతవార్త:



నిరుపేదల హృదయాల్లో నిలిచిన మహనీయుడు మంత్రి దుర్ధిల్లా శ్రీధర్ బాబు అని మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి అన్నారు.రామగిరి మండలంకల్వచర్ల గ్రామంలో సోమవారం పేదల సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో మంత్రి శ్రీధర్ బాబు పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. ఎన్నో సంవ త్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేదలకు ఈ పథకం ద్వారా నిజ మైన ఆశ వెలిగిందన్నారు.లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ,"మాకు ఇల్లు అనేది ఒక కల మాత్రమే. కానీ మంత్రి సహకారంతో ఆ కల నిజమైంది. మా కుటుంబానికి ఇది ఒక కొత్త జీవితానికి ప్రారంభం" అని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఒర్రె సది గ్రామ శాఖ అధ్యక్షుడు రేండ్ల కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ మహేందర్, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్

రామగిరి-ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం పరిధిలోని కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబీరు శ్రీనివాస్ కిడ్నీ స్టోన్స్ సర్జరీ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుం టుండగా.. సోమవారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొ నాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్, సర్పంచ్ రంగు సత్యనారాయణ, ఆదివరాహ స్వామి దేవస్థానం చైర్మన్ ము ముస్త్యల దామోదర్, రొంపి కుంట మాజీ సర్పంచ్ కమ్మగొని మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు, సయ్యద్ ఇక్బాల్, కిషన్ రెడ్డి, గొర్రె నరేష్, మల్యాల విజయ్, జంగపల్లి చిన్న శ్రీను, జంగపల్లి తిరుపతి, జంగపల్లి రవి తదితరులు ఉన్నారు.

## కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం పన్నూరు గ్రామంలో గల కస్తూర్బా గాంధీ పాఠ శాలను ఎంపీడీవో శైలజ రాణి సోమవారం తనిఖీ చేశారు.కలెక్టర్ ఆదేశాలతో 99 రోజుల ప్రణాళికలో "వెల్ఫేర్ వీక్"లో భాగముగా పన్నూరు పాఠ శాలలో జరుగుతున్న బుష్ క్లియరెన్స్ మరియూ పారిశుధ్య పనులను పర్య వేక్షించారు. అలాగే కస్తూర్బా పాఠశా లో శానిటేషన్, డ్రింకింగ్ వాటర్ కు సంభందించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సంబంధిత ఏవో మం జులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వంటగది, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, వాష్ రూమ్స్ పరిశుభ్రముగా ఉన్నాయా లేదా పరిశీలించిస్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు వాడకుండా చూడాలని సిబ్బంది కి సూచిం చారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ చిందం మహేష్ పి ఆర్ ఏ ఈ వరలక్ష్మి పంచాయతీ కార్యదర్శి ప్రేమలత ఉన్నారు.

# శ్రీరాములపల్లి పాఠశాల నిలుపుదలకు ముందస్తు బడిబాట కార్యక్రమం

మంథని ప్రభాతవార్త;

మంథని మండలంలోని శ్రీరాములపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరంలో ఆరవ తరగతికి మారనున్న నేపథ్యంలో, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య లేకపోవడం వల్ల మూతపడే పరిస్థితి తలెత్తుతోంది. ఈ పరిస్థితిని గమ నించిన జడ్పీహెచ్ఎస్ ఆరెంద పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయుడు ఈదులపల్లి నరసింహారావు ప్రత్యేక చొరవ తీసుకుని సోమవారం గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలను కాపాడుకోవడం, మూతపడకుండా నిలుపుకోవడం లక్ష్యంగా ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గ్రామ సర్పంచ్ నాగుల శారదరాజయ్య, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువకులతో కలిసి శ్రీరాములపల్లి గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా కార్యక్రమాలు, వాటిని వినియోగించుకునే విధానంపై వివరించారు. రాబోయే విద్యా సంవత్సరంలో పాఠశాల కొనసాగేందుకు కనీసం 20 మంది విద్యార్థులను చేర్పించాలని గ్రామస్తులను కోరారు. ఉచిత మధ్యాహ్న భోజనం, యూనిఫారం, పాఠ్యపుస్తకాలు, వర్క్ పుస్తకాలు, నోటు




పుస్తకాల వంటి సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మూతపడిన పాఠశాలలు తిరిగి ప్రారంభమైన ఉదాహరణలు ఉన్నాయని పేర్కొన్నారు. శ్రీరాములపల్లి పాఠశాల మూతపడకుండా ఉండేందుకు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, యువత చొరవ తీసుకుని అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

హరిపురం సర్పంచ్ మెంగని సమత తిరుపతి



**ముత్తారం, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తుందని హరిపురం సర్పంచ్ మెంగని సమత తిరుపతి పేర్కొన్నారు. సోమవారం ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంపికైన లబ్ధిదారులు అలువోజు లావణ్య శ్రీనివాస్, చెనవేన పుష్పలత రవీందర్‌ల ఇంటి నిర్మాణం పనులను ఎంపిడిఓ సురేష్, ఏఈ ఎండి అంకుశావలీతో కలిసి సర్పంచ్ మెంగని సమత తిరుపతి ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూస తిరుపతి, వార్డు సభ్యులు చేనవేన సాయి కుమార్, ఏజ్జ లత తిరుపతి, అడ్డూరి మోహన్, రామంచ స్వరూప రాజేష్, ఏగుర్ల జ్యోతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

-సర్పంచ్ రాపెల్లి రాజయ్య



**ముత్తారం, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని దర్యాపూర్ సర్పంచ్ రాపెల్లి రాజయ్య సూచించారు. ముత్తారం మండలం దర్యాపూర్ మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఎంపీడీఓ సురేష్, పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి పాఠశాలలో వండుతున్న వంటలను క్షుణ్ణంగా పరిశీ లించారు. వంట తయారీలో పరిశుభ్రత పాటించాలని, నిబంధనల ప్రకారం మెనూ అమలు చేయాలని సర్పంచ్ రాపెల్లి రాజయ్య ఆదేశించారు. ఈ తనిఖీలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులున్నారు.

## పెరిక సంఘం పెద్దపల్లి జిల్లా అసోసియేట్ అధ్యక్షునికి ఘన సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన గోవిందుల ఆనంద్ పెరిక సంఘం పెద్దపల్లి జిల్లా అసోసియేట్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా గ్రామానికి చెందిన పెరిక కులస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోవిందుల ఆనంద్‌కు శాలువా కప్పి సన్మా నించి, అభినందనలు తెలిపారు. అనంతరం ఆనంద్ మాట్లాడుతూ పెరిక కులస్తుల సమస్యల పరిష్కారం కోసం తనసాయశక్తుల కృషి చేస్తానని, పెరిక కులస్తులందరూ ఏకతాటిపై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో పెరిక కులస్తులు అలిశెట్టి రామస్వామి, బొడ్డు రాజేశం, అల్లం తిరుపతి, కానిగంటి నరసయ్య, కారుకూరి మహేష్, అలిశెట్టి నరేష్, గొర్ల మొండయ్య, అలిశెట్టి శ్రీనివాస్, పానుగంటి మొగిలి, గొర్ల మొండయ్య, కానుగంటి తిరుపతి, దుండ రాజమల్లు తదితరులున్నారు.

# చదువుకున్న బడికి సౌకర్యాల కల్పనతో మార్పుకు శ్రీకారం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



తాను చదువుకున్న పాఠశాలకు తిరిగి ఏదైనా చేయాలన్న సంకల్పంతో, భవిష్యత్ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న సదుద్దేశంతో మండలంలోని వేనుగుమట్ల గ్రామంలో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి నేరెళ్ల తిరుపతి గౌడ్ తాను పనిచేస్తున్న ఇనిఫినిటీ ఫిన్ కార్ప్ సొల్యూషన్ సంస్థ సహకారంతో సుమారు రూ.1,34,000 వ్యయంతో తాగునీటి శుద్ధి యంత్రం,సైన్స్ ల్యాబ్‌కు అవసరమైన మెటీరియల్, బీరువాలను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి గౌడ్ మాట్లాడుతూ తాను చదువుకున్న రోజుల్లో ఎదుర్కొన్న ఇబ్బందులు నేటి విద్యార్థులకు రాకూడదనే ఉద్దేశంతో ఈ సహాయం చేసినట్లు తెలిపారు. సరైన సౌకర్యాలు ఉంటేనే విద్యార్థులు మెరుగైన విద్యను అందుకోగలరని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములైన ఇనిఫినిటీ ఫిన్ కార్ప్ సొల్యూషన్ యాజమాన్యం మరియు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు కలిసి తిరుపతి గౌడ్ మరియు సంస్థ సిబ్బందిని సన్మానించారు. ఇదే స్పూర్తిగా తీసుకొని ఇతర పూర్వ విద్యార్థులు కూడా పాఠశాల అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ రాంరెడ్డి ,ఏరియా మేనేజర్ నరేష్ ,బ్రాంచ్ మేనేజర్ తిరుపతి ,సర్పంచ్ నక్క స్రవంతిజాములాకర్ ఉప సర్పంచ్ గొల్లపల్లి స్వామి గౌడ్ ,మాజీ సర్పంచ్ సురిగినేని కామలాకర్ రావ్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్వల ఐలయ్య,ఉపాధ్యాయులు వార్డు మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ పి.ఐ.ఓ.కు నోటీసులు

–కమీషన్ ఆర్డర్ ధిక్కరణ పై 22న విచారణ

బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలోని ప్రజా సమాచార అధికారికి తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ నుండి నోటీసులు జారీ అయ్యాయి. ప్రముఖ సామాజిక కార్యకర్త, సీనియర్ ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి2022 మే 17 న జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి సమాచారం కావాలని సమాచార హక్కు చట్టం సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేశారు. జిల్లా పంచాయతీ అధికారులు అట్టి సమాచారం ఇవ్వకపోవడంతో ఆయన తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ను ఆశ్రయించారు. కేసు విచారణ జరిపి, ఇరువర్గాల వాదోపవాదాలు పరిశీలించిన సమాచార కమీషన్ 2023 ఫిబ్రవరి 16 న ఇట్టి పూర్తి సమాచారం దరఖాస్తు దారునికి ఇవ్వాల్సిందేనని 15 పిర్యాదులపై ఒకేసారి తీర్పు ప్రకటిస్తూ... ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఇదే విషయమై పలు సార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కూడా జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలోని పీఐవో కు పలు సందర్భాల్లో ఉత్తర్వుల నోటీసులు కూడా జారీ అయ్యాయి. అయినా నేటి వరకు ఆర్టీఐ కార్యకర్త కు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. తెలంగాణ రాష్ట్ర సమాచారం కమీషన్ ఇచ్చిన ఆర్డర్ ను ధిక్కరించి సమాచారం ఇవ్వడం లేదని దరఖాస్తు దారుడు చుక్క గంగారెడ్డి మళ్ళీ కమీషన్ కు పిర్యాదు చేశారు. ఈ ఆర్డర్ ధిక్కరణ పిర్యాదు మేరకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలోని పీఐవో కు నోటీసులు జారీ చేస్తూ ఈ నెల 22 బుధవారం ఉదయం : 1000 గంటలకు కమీషన్ ఎదుట హాజరు కావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు, తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ జారీ చేసిన ఆర్డర్ లను ధిక్కరించి, చట్టాలను ఉల్లంఘిస్తున్న జిల్లా పంచాయతీ అధికారులపై చట్టపరమైన, శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్టీఐ కార్యకర్తలు కోరుతున్నారు. అవినీతి మత్తులో జిల్లా పంచాయతీ అధికారులు మునిగి ఉండడం వల్లనే సమాచారం ఇవ్వడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జగిత్యాల జిల్లాలో జోరుగా....చట్టాల ఉల్లంఘన, తీర్పుల బేఖాతర్ జరుగుతోందని పిర్యాదు దారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జగిత్యాల జిల్లా పాలనాధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని జిల్లా ప్రజానీకం కోరుతోంది.

## ధర్మపురి వార్త

## విద్యార్థులు పోటీ తత్వం అలవర్చుకోవాలి

-మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు

బుగ్గారం ప్రభాతవార్త:



విద్యార్థులు చిన్నతనం నుండి పోటీ తత్వం అలవరచుకోవాలని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం ఎంఈఓ ఆధ్వర్యంలో బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండే పోటీ పరీక్షలలో పాల్గొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. గోపులాపూర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన సిహెచ్ జైవంత్ ప్రథమ స్థానం, ప్రాథమిక పాఠశాల యశ్వంతరావుపేట కు చెందిన సి హెచ్. నిహాల్ ద్వితీయ స్థానం, రాజారాంపేట ప్రాథమిక పాఠశాలకు చెందిన సి.హెచ్ ఆరాధ్య తృతీయ స్థానం సాధించారు. విద్యార్థులకు నగదు బహుమతి తో పాటు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, సీ ఆర్ పి పురుషోత్తం, ప్రధానోపాధ్యాయులు రఘునందన్, కృష్ణ కుమార్, కిషోర్, సంపత్ పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త:



స్థానిక టిడిపి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు పేరుతో స్థానిక లక్షీ మ్నరసింహస్వామి దేవస్థానంలో పూజలు నిర్వ హించిన అనంతరం నంది విగ్రహం వద్ద కేక్ కట్ చేసి,పలువురికి పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తుల ప్రదీప్, వుప్పుల రామకృష్ణయ్య, తిరుమందాస్ శ్రీను, చితన్నోజు శంకర్, అయ్యోరు శంకర్,పుల్లయ్య శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం

ధర్మపురి,ప్రభాతవార్త:



ధర్మపురి మండలం,కమలాపూర్ గ్రామంలోని భక్తాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్‌గా కొండపల్లి సుధాకర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భక్తాంజనేయ స్వామి దేవస్థానం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ గా దీటి లక్ష్మణ్ ను ఎన్నుకోగా స్థానిక గ్రామస్తులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు మాట్లాడుతూ భక్తుల సహకారంతో దేవస్థానం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు.

## గల్లీ గల్లీలో విద్యార్థుల ర్యాలీ

బుగ్గారం ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించండి, వారి ఉజ్వల భవిష్యత్ ను తీర్చిదిద్దుతాం అంటూ బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, పూర్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, అంగన్ వాడి టీచర్ లు గల్లీ గల్లీ కి వెళ్లి ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో ప్రధానోపాధ్యాయులు అన్నాడి మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు, శిక్షణా నైపుణ్యం తో అనుభవం గల బోధనా టీచర్ల గూర్చి వివరించారు. బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ, స్కూల్ మేనేజ్మెంట్ కమిటి ప్రతినిధులు, పూర్వ విద్యార్థి, సామాజిక కార్యకర్త, విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి శంకుస్థాపన

ఎండపల్లి ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో సోమవారం రోజున నూతనంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి శంకుస్థాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య భక్తుల సమక్షంలో గర్భగుడి శంకుస్థాపన జరగడం విశేషం. స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సర వైశాఖ శుద్ధ తదియ సందర్భంగా 20042026 ఉదయం 10 గంటల 43 నిమిషాలకు రోహిణి నక్షత్ర యుక్త మిథున లగ్న పుష్కరాంశంలో మరకత శివలింగ ప్రతిష్ఠ కోసం శాస్త్రోక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామం అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని భక్తులు భక్తి పరవశంలో మునిగిపోయారు. ఇప్పటికే రాజారాంపల్లి గ్రామం అనేక దేవాలయాలతో ప్రసిద్ధి గాంచింది. హనుమాన్ దేవాలయం, పోచమ్మ దేవాలయం, బీరప్ప దేవాలయం, అభయాంజనేయ స్వామి దేవాలయం, పెద్దమ్మ దేవాలయం, ఎల్లమ్మ తల్లి దేవాలయం, మడెలయ్య దేవాలయం, సమ్మక్క–సారలమ్మ దేవాలయాలు గ్రామ ఆధ్యాత్మిక సంపదకు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. ఇప్పుడు ఈ వరుసలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం చేరడం గ్రామానికి మరింత భక్తి, ధార్మిక కాంతిని చేకూర్చనుంది. ఆలయ నిర్మాణానికి భక్తులు, దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించడం విశేషం. గ్రామస్తుల ఐకమత్యం, భక్తి భావం ఈ నిర్మాణానికి బలంగా నిలుస్తున్నాయి. ఈ శంకుస్థాపన కార్యక్రమం రాజారాంపల్లి గ్రామ ఆధ్యాత్మిక చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచి, భవిష్యత్తులో భక్తి పరంపరను మరింత బలోపేతం చేయనుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అర్చక బృందం వేద మంత్రోచ్చారణల మధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎండపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మాజీ అధ్యక్షుడు మద్దుల గోపాల్ రెడ్డి,హాజరు కాగా ఆలయ నిర్మాణ భూమి విరాళ దాత ఎలేటి చంద్రారెడ్డి సరిత దంపతులు హోమ కార్యక్రమంలో పాల్గొనగా పలు గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, పలు రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మండల తహసీల్దార్‌గా సయ్యద్ నిజాముద్దీన్ బాధ్యతలు స్వీకరించారు. తాసిల్దార్ ప్రమోషన్ గా పొంది జగిత్యాల జిల్లాకు రాగా పెగడపల్లి తాసిల్దార్‌గా కలెక్టర్ నియమించారు. ఇప్పటివరకు పెగడపల్లి తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఆనంద్‌కుమార్ బదిలీపై మేడిపల్లి మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



# రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలు

**●జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్..**

**●తాడూర్‌లో కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త**

రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వ మద్దతు అందించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన టెంట్,నీటి వసతి పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ధాన్యం తేమ శాతం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా రైతుల సౌకర్యం కోసం ఐకేపీ,పీఏసీఎస్,మెప్మా ఇతర శాఖల ఆధ్వర్యంలో మొత్తం 239కొనుగోలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరైన తేమ వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ పై ఇప్పటికే మార్కెటింగ్,పౌర సరఫరాల శాఖ,జిల్లా వ్యవసాయ అధికారి,సహకార శాఖ అధికారి,రైస్



మిల్లర్లు,ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించామని గుర్తు చేశారు. కొనుగోలుకు కావలసిన ఎలక్ట్రానిక్ యంత్రాలు,గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వేసవి నేపథ్యంలో రైతుల కోసం టెంట్లు,నీటి వసతి,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూపారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింగం, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ గీత,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, అఫ్జల్ బేగం, తహసీల్దార్లు విజయ ప్రకాష్ రావు,అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా సంక్షేమ పాఠశాలల్లో నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న వెల్ఫేర్ వీక్ కార్యక్రమంలో భాగంగా గొల్లపల్లి మండలంలో నిర్వహిస్తున్న (పెగడపెల్లి) మహాత్మ జ్యోతి పూలే బీసీ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఆహారం రుచి, నాణ్యతపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.డైట్ మెను అమలు, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ విధానం, వంట గదిలో నిర్వహణ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంటశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, నాణ్యమైన పదార్థాలతోనే ఆహారం సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సంక్షేమ పాఠశాలల్లో మెనూ సమర్థవంతంగా అమలు కావాలని, విద్యార్థులకు సురక్షితమైన, శుభ్రమైన వాతావరణంలో భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట సంక్షేమ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా విద్యాధికారి కె. రాము, బీసీ సంక్షేమాధికారి సునీత, తహసీల్దార్ మాజిద్, ఎంపీడీవో రవీందర్రావు, మండల విద్యాధికారి చెరుకు రాజన్న, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సిర్సపల్లి వేస్ట్ ప్లాంట్‌పై పోరు

**-కలెక్టరేట్ ముట్టడితో దద్దరిల్లిన హుజురాబాద్...!**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో ప్రభుత్వం ప్రతిపాదించిన వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ (డంపింగ్ యార్డ్) చిచ్చు రేపుతోంది. తమ ఊరి దరిదాపుల్లో చెత్త ప్లాంట్ వద్దంటూ స్థానిక ప్రజలు ఉవ్వెత్తున ఉద్యమిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం వేలాదిగా తరలివచ్చిన బాధితులు జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించడంతో ఉద్రిక్తత నెలకొంది. కలెక్టరేట్ ప్రధాన గేటు వద్ద పోలీసులు నిరసనకారులను అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఆగ్రహించిన ప్రజలు రోడ్డుపైనే బైఠాయించి ప్రభుత్వంపై నినాదాలు చేశారు. గడిచిన నెల రోజులుగా హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్నా, ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడంపై అఖిలపక్ష కమిటీ మండిపడింది. ప్లాంట్ వల్ల భూగర్భ జలాలు కలుషితమై వ్యవసాయం దెబ్బతినడమే కాకుండా... గాలి



కాలుష్యంతో చిన్నారులు, వృద్ధులు క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. సారవంతమైన భూములను, పాడి పంటలకు నిలయమైన మా ప్రాంతాన్ని విషతుల్యం చేయవద్దని, పట్టణ వ్యర్థాలను గ్రామాలపైకి నెట్టడం భావ్యం కాదని అఖిలపక్ష కమిటీ నాయకులు అన్నారు. తక్షణమే ఈ ప్లాంట్ ప్రతిపాదనను విరమించుకోకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, గుడిపాటి జైపాల్ రెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు స్వంత ఇంటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**చందుర్తి ప్రభాతవార్త:** నిరుపేదలకు స్వంత ఇంటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు,సోమవారం చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేసి నూతన వస్త్రాలను అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృ త్వంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతో ముందుకు పోతున్నామని తెలిపారు.. ఆడతల్లులకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నం బియ్యం పంపిణీ, నూతన రేషన్ కార్డులు మంజూరు, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ పాల్గొన్నారు.

# మరిమడ్లలో ఏకలవ్య విద్యార్థుల ప్రతిభ

**ప్రభాత వార్త కోనరావుపేట:**






మరిమడ్ల ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు జేఈ మెన్స్‌లో 7 గురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు పదవ తరగతి సి బి ఎస్ ఇ లో 57 మంది విద్యార్థులు కు 100శాతం ఉత్తీర్ణులయ్యారు అని పాఠశాల ప్రిన్సిపాల్ రామ్ సూరజ్ యాదవ్ అన్నారు పదవ తరగతిలో భూక్య రోహిత్ 89.80 శాతం, రాహుల్89.20శాతం,అఖిల్ 87.40 శాతంతో ఉత్తీర్ణులయ్యారన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఏకలవ్య గురుకుల పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ నాణ్యమైన భోజనం విద్యార్థినీ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తూ ఉన్నామని త్వరలోనే పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమవుతాయని ప్రకటనలు చేసిన తర్వాత ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోవాలని అన్నారు

# కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**- ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**




రైతులు కష్టపడి పండించిన పంటకు సరైన ధర లభించేలా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉంచిన ధాన్యాన్ని తరుగు పేరుతో అధికారులు ఇబ్బంది పెట్టరాదని, అనవసరంగా కోతలు విధించకుండా న్యాయంగా కొనుగోళ్లు జరపాలని కోరారు. రైతులు మార్కెట్ యార్డ్‌కు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని, తూకం, హమాలి, రవాణా, చెల్లింపుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రభుత్వానికి ఆయన సూచించారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరిగినా సహించబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా చెస్ క్రీడాకారుల ఎంపిక పోటీలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 22న బుధవారం పెద్దపల్లి జిల్లా చదరంగ సమాఖ్య అద్వర్యంలో అండర్7, అండర్11 ఉమ్మడి కరీంనగర్ జిల్లా చెస్ క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు గడ్డాల శ్రీనివాస్, బజ్జూర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో అండర్7 విభాగంలో పాల్గొనదలచిన క్రీడాకారులు జనవరి 1, 2019న గాని, ఆ తర్వాత గానీ జన్మించి ఉండాలని, అండర్11 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు జనవరి 1, 2015న గానీ, ఆ తర్వాత గానీ జన్మించి ఉండాలన్నారు. అట్టి క్రీడాకారులు ఈ నెల 22న బుదవారం ఉదయం 9 గం.లకు అమర్ చంద్ కళ్యాణ మండపం, రిక్రియేషన్ క్లబ్, పెద్దపల్లిలో తమ పేర్లను సకాలంలో నమోదు చేసుకోవాలని కోరారు. అండర్7లో నలుగురు అమ్మాయిలు, నలుగురు అబ్బాయిలు, అండర్11లో నలుగురు అమ్మాయిలు, నలుగురు అబ్బాయిలను ఎంపిక చేసి హైదరాబాద్ లో జరిగే స్టేట్ మీట్ కు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనే వారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వారై ఉండాలని తెలిపారు. క్రీడాకారులు చెస్ బోర్డులు, పావులు వెంట తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేసారు. మరిన్ని వివరాలకు జి.శ్రీనివాస్, సెల్: 9515342207, బజ్జూరి ప్రసాద్, సెల్: 8897536218, సూరజ్ సింగ్, సెల్: 8096659481లో సంప్రదించాలని సూచించారు.

# హామీలను నెరవేరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్న యువ సర్పంచ్...

## మాట ఇచ్చాడు.. నిలబెట్టుకుంటున్నాడు: లక్ష్మీపురం సర్పంచ్ కౌడగని రాజేష్..

కమలాపూర్: ప్రభాతవార్త.

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం లక్ష్మీపురం గ్రామానికి యువ సర్పంచ్ కౌడగని రాజేష్ రూపంలో కొత్త ఊపిరి వచ్చింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఇతర సర్పంచులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. యువకులు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైతే పాలన ఎలా ఉంటుందో చేసి చూపిస్తున్నాడు. సర్పంచ్ ఎన్నికల సమయంలో గ్రామస్తులకు ఇచ్చిన మాటను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటూ గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నాడు. పదవి అనేది హోదా కాదు బాధ్యత అని తన పనులతో నిరూపిస్తున్నాడు. యువ రక్తం పాలనా పగ్గాలు చేపడితే గ్రామ స్వరూపమే మారిపోతుందని లక్ష్మీపురం గ్రామాన్ని చూస్తే అర్థమవుతుంది. గ్రామంలో ఆడబిడ్డ పెళ్లికి 5016 రూపాయల ఆర్థిక సాయం అందించి తన పెద్ద మనసును చాటుకున్నాడు. కష్టంలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం నాయకుడి లక్షణమని చాటాడు. అంతేకాకుండా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో భక్తుల సౌకర్యార్థం 2 లక్షల రూపాయలు సొంత నిధులు వెచ్చించి రేకుల షెడ్డు నిర్మించాడు. దేవుడి పేరు చెప్పి ఓట్లు అడగడం కాదు, దేవుడి గుడికి సేవ చేయడం గొప్ప అని నిరూపించాడు. అభివృద్ధి విషయంలోనూ ముందున్నాడు. గ్రామంలో 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశాడు. ఏళ్ల తరబడి బురద రోడ్లతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాడు. అభివృద్ధి అంటే హంగులు, ఆర్భాటాలు కాదు, ప్రజలకు అవసరమైన పనులు చేయడమేనని ఆచరణలో చూపుతున్నాడు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కలిసి పని చేద్దామని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామం బాగుపడాలంటే రాజకీయాలు పక్కన పెట్టాలనే సందేశాన్ని ఇస్తున్నాడు. కులం, మతం, పార్టీ చూడకుండా అందరినీ కలుపుకొని పోవడమే అసలైన నాయకత్వమని నిరూపిస్తున్నాడు. యువ సర్పంచ్ చేస్తున్న పనులకు మండల అధికారులు సైతం అభినందనలు తెలుపుతున్నారు. నిధులను సక్రమంగా వినియోగిస్తూ పారదర్శక పాలన అందిస్తున్న తీరును అధికారులు కొనియాడుతున్నారు. ఇలాంటి యువ నాయకులు ఉంటే పల్లెల రూపురేఖలు మారిపోతాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. లక్ష్మీపురం అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి కౌడగని రాజేష్ నిబద్ధతే నిదర్శనం.





# ధర్మ ప్రచార సభ జిల్లా అధ్యక్షుడిగా పొన్నం శ్రీనివాస్

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ కరీంనగర్ జిల్లా హడాక్ కమిటీ అధ్యక్షుడిగా పొన్నం శ్రీనివాస్ ఎన్నికయ్యారు. స్థానిక విద్యానగర్ శ్రీరామ ఆలయంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి జనగామ తిరుపతి, పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రక్రియలో ఉపాధ్యక్షుడిగా రాజా నరేష్ రెడ్డి, సెక్రటరీగా సంతోష్ రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఏబీఏపీ గౌరవ అధ్యక్షులు చల్ల రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ట్రెజరర్గా టీ శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ గా మారక శ్రీనివాస్, డిస్టిక్ కామాండెంట్ గా. కరుణాకర్, ఈసీ మెంబర్ గా కిరణ్, సత్తిష్, దీపక్, సురేష్, లక్ష్మన్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంత ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ అయ్యప్ప ధర్మ ప్రచార కార్యక్రమాలను పకడ్బందీగా ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు..

# ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో



పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా, వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), ఆర్డీవోలు రమేష్ బాబు, మహేశ్వర్ తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 238 దరఖాస్తులు రాగా.. అత్యధికంగా కరీంనగర్ నగరపాలిక సంస్థ నుంచి 59 వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలి

## పూర్వ విద్యార్థులను కోరిన నాటి ఉపాధ్యాయులు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల కేంద్రం లో 200405వ సంవత్సరంనకు చెందిన 10 వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం స్థానిక



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ హాజరయ్యారు. తమకు పాఠాలు బోదించిన ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానం చేసి మెమెంటోలతో సత్కరించుకున్నారు. నాటి బాల్య కాల స్మృతులుతులను గుర్తుకు చేసుకున్నారు. బోదించిన గురువులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న మీరు, మీకు విద్యను బోదించిన మేము అదృష్టవంతులం. మీరు తోచినంతలో సమయం కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలని, కుదిరినంతలో సమాజ సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపతి రెడ్డి, నర్సింహా రెడ్డి, వీరాచారి, సంజీవ రావ్, సూర్య నారాయణ మూర్తి, హరి శంకర్, ఆఫీస్ సబార్డినేట్ అంజయ్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకట్ రెడ్డి తండ్రి నల్ల నారాయణరెడ్డి మృతి చెందగా వారి స్వగ్రామం పెద్దపెల్లి మండలంలోని ముత్తారం గ్రామానికి వెళ్లి వారి కుటుంబాన్ని జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు



పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, ఎర్రం సతీష్ రెడ్డి, ముద్దమల్ల రవి, బొంగోని వీరన్న, మర్రి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చర్ల డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులకు మంచినీటి కోసం మోటార్ సదుపాయం

## సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ

కామేపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:





కామేపల్లి మండలం ముచ్చర్ల డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులకు మంచినీటి కొరకు నూతన మోటర్ ను ఏర్పాటు చేసి నట్లు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ సో మవారం తెలిపారు. ఇది వరకు ఉన్న మోటర్ కాలిపోవడంతో దాని స్థానంలో నూతన మోటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాత వాటర్ ట్యాం క్ వద్ద గేటు వాల్ పనులను పరిశీలించా రు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి పి. అనురాధ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త లింగాలలో చలివేంద్రం ను ప్రారంభించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

కామేపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి జ్ఞాపకార్థంగా కొత్త లింగాల ఆటో యూనియన్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన చలివేంద్రం ను తెలంగా ణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి



సోమవారం ప్రా రంభించారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ ప్రతినిధులను గోపాల్ రెడ్డి అభినందించారు. చలివేంద్రం ను ప్రయాణికులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇట్టా శ్రీనివాసరావు, మాజీ ఎం పీటీసీ రాంరెడ్డి జగన్నాథ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ వేణు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపా టి సత్యనారాయణ, మార్కెట్ డైరెక్టర్ మా లోత్ బావ్ సింగ్, మండల నాయకులు ఉపేందర్, కొత్త లింగాల గ్రామ కాంగ్రెస్ కమిటీ, ఆటో యూనియన్ ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

